AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 134 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 24-06-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




కడపలో కబ్జా.. వైసీపీ కార్పొరేటర్‌కు ఎమ్మెల్యే మాధవి రెడ్డి తీవ్ర హెచ్చరిక




కంచ గచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

## ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టే రాజకీయం ఆగాలి'

### జగన్ కాన్వాయ్ కిందపడి వ్యక్తి మృతి

రాజకీయ ర్యాలీలో వ్యక్తి మృతి చెందడంపై ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఆవేదన

నేతల కార్యక్రమాలు విషాదాలకు దారితీయకూడదని వ్యాఖ్య

ప్రమాద ఘటనలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం దారుణమని విమర్శ



ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ళలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ పర్యటనలో విషాద ఘటన చోటుచేసుకుంది. మిగతా 2లో

## సింగయ్య ఘటనపై ఎల్లో మీడియా క్షుద్ర రాజకీయాలు

### కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు

కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. సింగయ్య మృతి వీడియో పై అంబటి రియాక్షన్

ఏపీ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేతర అంబటి రాంబాబు టీడీపీ, మీడియా, సోషల్ మీడియాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

జగన్ సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్ల లో కాన్వాయ్ లోని వాహనం ఢీకొని సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే.అయితే ఆయన మృతికి జగన్ ప్రయాణిస్తున్న వాహనమే కారణం అని అనేక వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



ఏపీ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేతర అంబటి రాంబాబు టీడీపీ, మీడియా, సోషల్ మీడియాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మిగతా 2లో

## హైడ్రా అంటే కూల్చివేతలు జరిపే సంస్థ కాదు!



- సొంతింటి కలను నిజం చేయడంలో బ్యాంకుల పాత్ర చాలా ముఖ్యమని హైడ్రా కమిషనర్
- ఇంటి రుణాలిచ్చే ముందు బ్యాంకర్లు అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచన
- హైడ్రా ఏర్పాటయ్యాక నిర్మించిన అక్రమ నిర్మాణాలను కచ్చితంగా తొలగిస్తామని హెచ్చరిక
- పర్యావరణ హితమైన నగరాభివృద్ధే హైడ్రా ప్రధాన లక్ష్యమని వెల్లడి మిగతా 2లో

## రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ

నదుల బేసిన్లపై కనీస అవగాహన లేకుండా మాట్లాడారు

సీఎం రేవంత్‌కు విషయం తక్కువ.. విషం ఎక్కువ'

బనకచర్ల ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో తెలియకపోతే ఎలా?

ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోవడం చేతకాక అబద్ధాలు చెబుతున్నారు



హైదరాబాద్: 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నదుల బేసిన్‌ల గురించి బేసిక్ నాలెడ్జ్ (కనీస అవగాహన) లేకుండా మాట్లాడారు. బేసిన్ (పరివాహక ప్రాంతం)ల కంటే కూడా బ్యాగుల మీదే నాలెడ్జి బాగా ఉన్నట్లు ఉంది. నదీ పరివాహక ప్రదేశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటూ రాష్ట్రం పరువు తీశారు..' అని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి%-%బనకచర్లపై మిగతా 2లో

## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

### బీఆర్‌ఎస్ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది

### రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు

### మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ

- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల వినతులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం
- పేదలందరికీ ఇళ్లు కట్టించాకే ఓట్లడుగుతాం
- బీఆర్ఎస్ పదేళ్లలో చేయలేనివి 10 నెలల్లో చేసి చూపాం
- రాబోయే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి
- భూ సమస్యలపై 8.58 లక్షల దరఖాస్తులు: పొంగులేటి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు మిగతా 2లో

ఇజ్రాయెల్,అమెరికా విరుచుకు పడుతున్న వేళ..

## ఇరాన్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్!



- ఇరాన్‌పై ఇజ్రాయెల్,అమెరికా దాడులకు తెగబడుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది.
- ఇరు దేశాలు శాంతి నెలకొల్పేలా చర్చలు జరపాలంటూ భారత ప్రధాని మోదీ ఇరాన్ అధ్యక్షుడితో ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్‌తో ఫోన్‌లో మాట్లాడారు.

ఢిల్లీ: ఇరాన్‌పై ఇజ్రాయెల్,అమెరికా దాడులకు తెగబడుతున్న వేళ కీలక పరిణామం మిగతా 2లో

## భారత్-పాక్ యుద్ధం ఆపినా. నోబెల్ శాంతి పురస్కారం ఇవ్వరు

భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపినంత మాత్రాన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వరని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు.



భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధాన్ని ఆపినంత మాత్రాన తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వరని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పారు.సైనిక చర్చల ద్వారానే కాల్పుల విరమణ ఒప్పందం మిగతా 2లో

## ఆసుపత్రిపై దాడి యుద్ధ నేరం

బీర్షెబా ఆసుపత్రిపై ఇరాన్ దాడి యుద్ధ నేరమని ఇజ్రాయిల్ చెబుతోంది.

అమాయక ప్రజలపై, వారికి చికిత్స చేసే ఆ రోగ్య కార్యకర్తలపై దాడి యుద్ధ నేరమని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు.



టెల్ అవీవ్ : బీర్షెబా ఆసుపత్రిపై ఇరాన్ దాడి యుద్ధ నేరమని ఇజ్రాయిల్ చెబుతోంది. అమాయక ప్రజలపై, వారికి చికిత్స చేసే ఆరోగ్య కార్యకర్తలపై దాడి యుద్ధ నేరమని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు అన్నారు.ఆసుపత్రిని సందర్శించిన తర్వాత నెతన్యాహు మిగతా 2లో

## వ్యవసాయం దండగన్న చంద్రబాబు.. రైతులకు ఏం మేలు చేస్తాడు?'



- వ్యవసాయం దండగన్న చంద్రబాబు రైతులకు ఏం మేలుచేస్తాడంటూ.. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- పుంగనూరులో పర్యటించారు. మిగతా 2లో

## బ్రాండ్ విశాఖ వేదికగా సరికొత్త రికార్డు

### సరికొత్త రికార్డు సాధించాం'

### నెల్లూరు వీఆర్ హైస్కూలు పునరుద్ధరణ

- డిజిటల్, ఆధునిక హంగులతో స్కూల్‌కు కొత్త రూపు
- గతంలో మూతపడిన స్కూల్‌లో ఇప్పుడు అడ్మిషన్లు పూర్తి
- 3,00,105 మంది యోగాలో పాల్గొని రికార్డు సృష్టించినట్లు పేర్కొన్న గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్
- గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ ట్వీట్‌కు స్పందించిన నారా లోకేశ్
- ఈవెంట్ విజయంలో భాగస్వాములైన టీడీపీ నేతలు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపిన లోకేశ్
- వేదికను విజయవంతంగా నిర్వహించిన అధికారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన లోకేశ్
- నెల్లూరు విఆర్ హైస్కూల్ అభివృద్ధిపై మంత్రి నారాయణకు లోకేశ్ అభినందన
- రెండున్నర శతాబ్దాల చరిత్ర కలిగిన పాఠశాల పునరుద్ధరణ
- ఏపీ మోడల్ విద్యకు 'నారాయణ మాస్టారు' సహకారం అభినందనీయమన్న లోకేశ్

ఏపీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖపట్నంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే. మిగతా 2లో

యోగాంధ్రను అద్భుతమైన విజయంగా మార్చడంలో స్ఫూర్తిదాయక నాయకత్వం మరియు మద్దతు ఇచ్చినందుకు ప్రధాని నరేంద్రమోడీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి లోకేశ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలను అభివృద్ధి చేయడం నా బాధ్యత




- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వినూత్నంగా ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.
- నెల్లూరు వీఆర్ హైస్కూల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలసి మంత్రి నారాయణ పరిశీలించారు.

# మాజీ మంత్రి సంగిత 11వ వర్ధంతి

ఘన నివాళులు అర్పించిన పెదబాబు, సుభాష్, అభిమానులు.





**ఆలమూరు, జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు, రాజకీయ దురంధరుడు సంగిత వెంకటరెడ్డి 11వ వర్ధంతి వేడుకలు పూర్వ ఆలమూరు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. ఆలమూరు మండలంలోని పినపళ్ల గానుగు చెట్టు సెంటర్, కొత్తూరు జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న మాజీ మంత్రి సంగిత విగ్రహానికి ఆయన కుమారుడు, సంగిత గంగరాజు (పెదబాబు), పినపళ్ళ గ్రామ సర్పంచ్ సంగిత సుభాష్ ఆధ్వర్యంలో అభిమానులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే మండపేట, కపిలేశ్వరపురం మండలాల్లో జరిగిన వర్ధంతి వేడుకల్లో పెదబాబు, సుభాష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండపేట బస్టాండ్ సెంటర్ లో, అంగర మెయిన్ రోడ్డు లోనున్న మాజీ మంత్రి సంగిత విగ్రహానికి పూలమాలలు వేసి అ మహనీయుడు అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈసందర్భంగా ఆయా మండలాల్లో అభిమానులు సేవా, సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మాజీ మంత్రి సంగిత అసువులు బాసి దశాబ్ద కాలం పూర్తయిన ఆయన పట్ల ప్రజలకున్న అభిమానం చెక్కుచెదర లేదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం మవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా అప్పటి కాంగ్రెస్ పార్టీలోని కార్యకర్తల దేశం గర్వించే విధంగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందంటూ ఆయన అభిమానులు కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వక్కపట్ల లక్ష్మణరావు, యేపూరి వీరబాబు,యనమదల శ్రీనివాస్, నామాల సుబ్బారావు , కపిలేశ్వరపురం జడ్పీటీసీ వట్టికూటి అబ్బు, జనసేన ఎంపీటీసీ పెద్దిరెడ్డి శేషారత్నం, అంగర సర్పంచ్ వాస కోటేశ్వరరావు,అంగర సొసైటీ మాజీ చైర్మన్ గుడిమెట్ల రాంబాబు, అంగర మాజీ సర్పంచ్ స్వామికాపు, జిల్లా పీఎంపీ అధ్యక్షులు గంగుమళ్ల రాంబాబు, వంగా శ్రీనివాసరావు, యర్రంశెట్టి రాము తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో గ్రామ సర్వేయర్లు నిరసన



**ఆలమూరు, జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ సర్వేయర్లు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలియజేశారు. ఆలమూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం గ్రామ సర్వేయర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత ఐదేళ్ల నుంచి రెవెన్యూశాఖకు అనేక విధాలుగా సేవలందిస్తున్న గ్రామ సర్వేయర్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని వ్యాఖ్యానించారు. అరకొర వేతనాలతో జీవనం సాగిస్తున్న తమను సొంత మండలాలకు సంబంధం లేకుండా బదిలీలు జరపడం సరికాదన్నారు. గ్రామ సచివాలయ సర్వేయర్లందరికి పదోన్నతులు కల్పించి రెవెన్యూశాఖలో విలీనం చేసి రెగ్యులర్ స్కేల్‌ను వర్తింపచేసి అప్పుడే బదిలీలు చేయాలని డిమాండు చేశారు. గ్రామ జనాభా ప్రాతిపదికన కాకుండా భూమి విస్తీర్ణాన్ని బట్టి హేతుబద్ధీకరణ చేయాలన్నారు. మహిళ ఉద్యోగుల సమ్మతి మేరకు ఇతర శాఖలకు బదిలీ చేసి అలవెన్సులు మంజూరు చేయాలని తీర్మానించుకున్నారు. అనంతరం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసీల్దార్ కెజె.ప్రకాష్‌బాబుకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. గ్రామ సర్వేయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను శాఖాపరంగా పరిష్కరించుకోవాలే తప్ప నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలపడం సరికాదని తహసీల్దార్ ప్రకాష్‌బాబు హితవు పలికారు. డిమాండ్లపై స్పందించకుంటే విధుల బహిష్కరణ గ్రామ సర్వేయర్ల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మె చేపట్టి విధులను బహిష్కరిస్తామని మండల సర్వేయర్ల సమాఖ్య తెలిపింది. రాష్ట్ర గ్రామ సర్వేయర్ల పిలుపు మేరకు ప్రస్తుతం నల్ల బ్యాడ్జీలను ధరించి విధులు నిర్వహిస్తున్నామన్నారు. డిమాండ్లకు అనుగుణంగా బదిలీలు చేపట్టకుంటే ప్రస్తుతం జరుగుతున్న రీసర్వేకు సహాయ నిరాకరణ చేసి పూర్తిస్థాయిలో విధులు బహిష్కరిస్తామని వారు హెచ్చరించారు.

# డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్‌లిఘన నివాళి అర్పించిన - బి.జె.పి నాయకులు



**నర్సీపట్నం జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రముఖ వైద్యులు డా. కిల్లాడ వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసంఘ్ వ్యవస్థాపకులు వర్ధంతి సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి దేశానికి ఆయన చేసిన సేవ లను స్మరించుకున్నారు. బి.జె.పి నాయకులు డా. కె.వి.సత్యనారాయణ మాట్లాడుతూ మాతృభూమి సేవలో నిజమైన యోధుడిగా శ్యామాప్రసాద్ ముఖర్జీ కాశ్మీర్ విలీనం కోసం సాగిన పోరాటంలో అగ్రభాగాన నిలిచి బలిదానం చేశారనీ .శ్యామాప్రసాద్ ముఖర్జీ ఏ లక్ష్యం కోసమే అయితే బలిదానం అయ్యారో దానిని భారతీయ జనతా పార్టీ , ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో 370 వ అధికరణను తొలగించి,వారికి ఘనమైన నివాళి అర్పించిందని అన్నారు. బి.జె.పి సీనియర్ నాయకులు కాళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఖండిత భారతపు అఖండత్వం కోసం బలిదానం చేసిన మొట్టమొదటి దేశభక్తుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ. నేడు వారి పుణ్యతిథి ( %యబఅవ% 23) సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను. స్వతంత్ర భారత రాజకీయాకాశంలో సిద్ధాంత రహిత రాజకీయాలు, స్వార్థ , పదవీ వ్యామోహం వాదాల కారుమబ్బులు కమ్ముకున్న ఆ తొలిదినాలలో ఒకమెరుపు మెరిసి మాయమైంది.కళ్ళ మిరిమిట్లు గొలిపే ఆ మెరుపు వెలుగు క్షణ కాలమే కావచ్చు.కానీ గాఢాంధకార భవిష్యత్తులో మునిగివున్న భారత ప్రజానీకానికి ఆమాత్రం వెలుగు చాలు.'భారతీయ జన సంఘం' అనే వాస్తవమైన సైద్ధాంతిక రాజకీయ పథాన్ని కనుగొనడానికి స్వతంత్ర భారత రాజకీయాలకు ఒక నూతన దిశను,నూతన లక్ష్యాన్ని ప్రసాదించిన ఆ మెరుపే స్వర్గీయ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ.శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారతమాత కన్న మహా సంతానంలో ఒకరు.వారి జీవితంలో ప్రతిక్షణం,శరీరంలో ప్రతి కణం మాతృభూమి సేవకే సమర్పితం అయ్యాయని అన్నారు. బి.జె.వై.యమ్ రాష్ట్ర పదాధికారి అడిగర్ల సతీష్ మాట్లాడుతూ ఒక దేశంలో రెండు రాజ్యంగాలు,రెండు జాతీయ జెండాలు,రెండు ప్రధానులు ఉండకూడదు అని " ఏక్ దేశ్ మే ధో విదాన్, ధో ప్రధాన్, ధో నిసాన్ నహీ చలేగా,నహీ చలేగా " అనే నినాదంతో దేశాన్ని,జాతీయత బావతో ఐక్యత పోరాటం చేసి చివరకి భారత దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.జె.పి నర్సీపట్నం మండల అధ్యక్షుడు బోలెం శివ , గవిరెడ్డి త్రినాధ్,పల్లా గోవింద్ పాల్గొని ఘన నివాళి అర్పించారు.

# రైతు నష్టపోకూడదన్నదే ముఖ్యమంత్రి ఆలోచన : ప్రత్తిపాటి

ప్రభుత్వానికి నష్టం వచ్చినా పర్వాలేదు.. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తం కొనాలని చంద్రబాబు ఆదేశించారు

మార్క్ ఫెడ్ ద్వారా గతంలో ఏ ప్రభుత్వం పొగాకు కొనుగోళ్లు చేపట్టలేదు

రైతు పక్షపాత ప్రభుత్వం కాబట్టే ... క్వింటా రూ.2, రూ.3వేలకు కొన్న పొగాకుకు రూ.9 నుంచి రూ.12వేల ధర ఇస్తోంది.





**చిలకలూరిపేట జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** మార్క్ ఫెడ్ కేంద్రాలకు తరలించే పొగాకు విషయంలో రైతులు నిర్ణీత ప్రమాణాలు తప్పక పాటించాలని, నాణ్యమైన సరుకు తీసుకొస్తే మంచి ధర లభిస్తుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. రైతులు నష్టపోకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధచూపి మార్క్ ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోళ్లు చేపట్టాలని ఆదేశించినట్లు ప్రత్తిపాటి చెప్పారు. యడ్లపాడు మండలంలోని వంకాయలపాడు స్పైసెస్ పార్క్ లోని మార్క్ ఫెడ్ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రైతులు.. అధికారులతో కలిసి సోమవారం ప్రత్తిపాటి పరిశీలించారు. అమ్మకానికి వచ్చిన పొగాకు బేళ్లు పరిశీలించిన ప్రత్తిపాటి అధికారులకు కీలకసూచనలు చేసి, రైతులను ఉద్దేశించి మాట్లాడారు.

**ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టకుంటే క్వింటా రూ..2, 3వేలకే అమ్మాల్సిన పరిస్థితి..**

కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే పొగాకు విషయంలో రైతులు నాణ్యత నిబంధనలు తప్పక పాటించాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టకముందు గ్రామాల్లో మరీ తక్కువగా క్వింటా రూ.2 నుంచి రూ.3వేలకు కొన్నారనే వాస్తవం రైతులు గ్రహించాలన్నారు. గతంలో పొగాకు రైతుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని, అప్పుడే ఆయన సానుకూలంగా స్పందించారని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్ లో నల్లబర్లీ పొగాకు సాగు నిషేధించడమైందన్నారు. రైతులు ఇకపై పొగాకు సాగుచేపట్టాలంటే కంపెనీలతో సమస్యలు రాకుండా రాతపూర్వక ఒప్పందాలు చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. మార్క్ ఫెడ్ కు సరైన యంత్రాంగం లేకపోయినా ముఖ్యమంత్రి. ప్రత్యేక చొరవతో వ్యాపారుల ద్వారా కొనుగోళ్లు జరిగేలా చూడాలని అధికారుల్ని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు.

**చిలకలూరిపేటలో కూడా కొనుగోళ్లు చేపట్టేలా చూస్తాను...**

పల్నాడు జిల్లాలో ఈ ఏడాది పొగాకు సాగు అధికంగా చేపట్టారని, 13 మండలాలు... 72 గ్రామాల పరిధిలో 8,912 ఎకరాల్లో సాగుచేశారని ప్రత్తిపాటి చెప్పారు. జిల్లాలో చిలకలూరిపేట, యడ్లపాడు మండలాల్లో మరీ అధికంగా సాగుచేశారన్నారు. ఎక్కువ సాగుకు తోడు అధిక దిగుబడి వచ్చినప్పుడే కంపెనీలు రైతులకు అన్యాయం చేశాయన్నారు. ఇప్పటికే పొగాకు కొనుగోళ్లకు సంబంధించి కేంద్రాల్లో తమ వివరాలు నమోదు చేసుకోని రైతులు త్వరగా నమోదు చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేటలో మరో కొనుగోలు కేంద్రం ప్రారంభించేలా ప్రభుత్వంతో మాట్లాడతానన్న ప్రత్తిపాటి... కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇప్పటికే వ్యవసాయమంత్రితో మాట్లాడినట్టు చెప్పారు. ముఖ్యమంత్రి దృష్టికి కూడా సమస్యలు తీసుకెళ్లి.. రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. రైతుల్ని కాపాడలేని ఏ వ్యవస్థ మనుగడ సాధించదన్న ప్రత్తిపాటి... నాయకులైనా.. అధికారులైనా రైతులపక్షాన పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పారు.

**రైతులకు ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి...**

కొన్ని కంపెనీలు నష్టపోయినా రైతులకు న్యాయం చేయాల్సిందేనని గతంలోనే చెప్పానని, రైతులు పండించకపోతే మీరు ఏం ఉత్పత్తి చేసి..ఏం అమ్ముకుంటారని కూడా కొందరు కంపెనీల ప్రతినిధుల్ని ప్రశ్నించినట్టు ప్రత్తిపాటి తెలిపారు. ప్రతి రైతు తమవద్ద ఉన్న పొగాకు నిల్వలను వీలైనంతత్వరగా మార్క్ ఫెడ్ కేంద్రాలకు తరలించాలని, అధికారులు కూడా కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని ప్రత్తిపాటి ఆదేశించారు. చంద్రబాబు ప్రత్యేక చొరవతో పాటు.. మంత్రులు అచ్చెన్నాయుడు.. లోకేశ్.. అధికారుల చొరవ, వ్యాపారుల సహకారం వల్లే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. మార్క్ ఫెడ్ కేంద్ర పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇన్చార్జి తోట రాజారమేష్, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కందుల రమణ, శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, పోపూరి వెంకయ్య యడ్లపాడు మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులున్నారు.



# ఆదోని లో ఉన్నటువంటి బీమా కాలేజీలో చదివే విద్యార్థులు విద్యార్థులు కాదా

సీట్లు ఇవ్వము అనడం ఏంటి .....????

తక్షణమే విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఇంచార్జ్ %ఎ%. వసుంధర మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది....

**జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి %ణూఖీ% జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ అర్చన సువాసిని మహిమ జ్యోతి మాట్లాడుతూ......... ఎమ్మిగనూరు సర్కిల్లో ఉన్నటువంటి ఎస్సీ సాంఘిక సంక్షేమ హాస్టల్లో, బీమా కాలేజీలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సీట్లు ఇవ్వము... అనడం చాలా బాధాకరమైన విషయం, ప్రభుత్వ నిబంధనలను ప్రకారం ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ సీటు ఇవ్వాలి. కానీ ఎమ్మిగనూరు సర్కిల్ లో ఉన్నటువంటి %మా.జ% హాస్టల్ వార్డెన్ మేడం గారు, శనివారం రోజున హాస్టల్ సీటు కోసం తల్లిదండ్రులు, విద్యార్థులు హాస్టల్ దగ్గరికి వెళ్తే, బీమా కాలేజీలో చదివే వాళ్లకు సీటు ఇవ్వము. అని, హాస్టల్ వార్డెన్ గారు స్పష్టంగా తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది... డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా మేము ఒకటే అడుగుతా ఉన్నాము... బీమా కాలేజీలో చదివే విద్యార్థులు విద్యార్థులు కాదా...??అని, ప్రభుత్వ అధికారులకు అడుగుతా ఉన్నాం... ఈ విషయం పైన తక్షణమే అధికారులు స్పష్టత స్పష్టత ఇచ్చి. విద్యార్థులకు సీట్లు ఇవ్వాలి. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు %ణూఖీ% విద్యార్థి సంఘంగా ముందుంటామని అధికారులకు.. తెలియజేస్తున్నాం.. తక్షణమే విద్యార్థులకు సీట్లు ఇవ్వాలని డి.ఎస్.ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం....

## ఘనంగా మల్లపాలెం లో పోలేరమ్మ కొలుపు జాతరలు





**పుల్లలచెరువు జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండలంలోని మల్లపాలెం గ్రామంలో పోలేరమ్మ కొలుపు సందర్భంగా గ్రామస్తులు జాతర నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. రాత్రి వేళలో మహిళలచే కోలాట ప్రదర్శన నిర్వహించారు.ముఖ్య అతిథి గా స్థానికులు, తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సంస్థ ప్రిన్సిపల్ అడ్వైజర్,డాక్టర్ ఆవుల. నాసర్ రెడ్డి, మరియు గ్రామ నాయకులు, మాజీ సర్పచ్ ఆవుల రమణా రెడ్డి,ఇంచార్జి సర్పంచ్ ఆవుల చిన్న రమణా రెడ్డి, శనగా. నారాయణ రెడ్డి, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆవుల వెంకట్ రెడ్డి,గ్రామ పెద్దలు, గ్రామస్థులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. అందరికీ అన్నదాన వితరణ చేశారు.

# ఉత్సాహంగా ఒలింపిక్ డే రన్



**ఆలమూరు, జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ ఒలింపిక్ డే రన్ ను పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండల కేంద్రమైన ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థులతో మండల విద్యాశాఖ అధికారి ఎన్ .బి అప్పాజీ మదర్ తెరిసా స్పోర్ట్స్ అండ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఫౌండర్ టి అబ్బులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఒలంపిక్ డే రన్ దినోత్సవం కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. రన్‌లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. హైస్కూల్ ఆవరణ నుండి కొత్తూరు సెంటర్ జంక్షన్ వరకు విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ మాస్టర్ అబ్బులు మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలకు ఆస్తులకు బదులు మంచి ఆరోగ్యాన్ని ఇచ్చేందుకు క్రీడల్లో భాగస్వాములను చేయాలని వీరికి మంచి నడవడిక నేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పి సత్యనారాయణ, సిహెచ్ రాధాకృష్ణ, వాకా రాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రసాద్ ముఖర్జీ బలిధాన్ దివస్ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు







**( ఆత్మకూర్) శ్రీశైలం అక్కడ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం, ఆత్మకూరు అర్బన్ మండలం, 72, బూత్, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రవీంద్రారెడ్డి, ఆధ్వర్యంలో జరిగిన, కార్యక్రమంలో , బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు మైనార్టీ మోర్చా మోమిన్ షబానా బిజెపి సీనియర్ నాయకుడు వెంకటసుబ్బయ్య ఆచారి ముఖ్యఅతిథిగా పాల్గొని.డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్, దివస్ సందర్భంగా,ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో సమగ్రత సమైక్యత కోసం భారతీయ జనతా పార్టీ పని చేస్తుంది అని తెలిపారు. నెహ్రూ ప్రధానమంత్రిగా ఉన్నపుడు తీసుకొచ్చిన ప్రమాదకరమైన? ఆర్టికల్ 370 ని విభేదించిన? డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అప్పట్లో కేంద్రమంత్రి పదవికి చేశారని ఆ తర్వాత భారతీయ జనసంఘ్? పేరుతో రాజకీయ పార్టీ పెట్టి ఆర్టికల్ 370 కి వ్యతిరేకంగా ఉద్యమం చేపట్టారని వివరించారు. దేశ సార్వభౌమాధికారాన్ని? పరిరక్షించుకునేందుకు బలిదానం, చేసిన చరిత్ర జనసంఘ్ ది అని అన్నారు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు , ఇద్దరు ప్రధానులు , రెండు జాతీయ చిహ్నాలు ఉండకూడదనే నిదానంతో ఆర్టికల్ 370 రద్దు కోసం ఉద్యమించారని అప్పట్లో దేశంలో జాతీయ జెండాగా త్రివర్ణ పతాకం ఉంటే జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక జెండా ఉండేది అన్నారు. 75, సంవత్సరాల తర్వాత నరేంద్ర మోదీ, నాయకత్వంలో ముఖర్జీ లక్ష్యం నెరవేరింది అని తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు చేసి జమ్మూ కాశ్మీర్లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని,అమలు చేస్తున్నామన్నారు.? ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ బూతు అధ్యక్షులు, అన్వర్, స్వచ్ఛభారత్ కన్వీనర్ చిన్న, పద్మావతి, సరోజమ్మ, మఠం మహేష్ పాల్గొన్నారు రని జాతీయ కార్యవర్గ సభ్యురాలు మైనారిటీ మోర్చా మోమిన్ షబానా ఈ కార్యక్రమంలో తెలిపారు

## 'జేశాప్' జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపికైన విజయ్, భార్గవ్





**తుగ్గలి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తుగ్గలి మండల పాత్రికేయులు విజయ్ (వార్త),భార్గవ్ (ఉదయం న్యూస్) ఎంపికయ్యారు.ఆదివారం రోజున కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా మహాసభలను నిర్వహించారు.జేశాప్ ఉమ్మడి జిల్లాల మహాసభలకు ముఖ్య అతిథులుగా జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ రమణా రెడ్డి,జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి,జేశాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ్,భార్గవ్ లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపిక కాబడిన విజయ్,భార్గవ్ లు మాట్లాడుతూ జేశాప్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు.తమపై నమ్మకం ఉంచి తమను ఎంపిక చేసినందుకు జేశాప్ రాష్ట్ర నాయకులకు,జిల్లా కమిటీ సభ్యులకు వారు ఒక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్,జిల్లా అధ్యక్షులు చిరంజీవి,రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చొప్పెల్ల నాగిరెడ్డి నగర్ లో రోడ్డు తవ్వేసారని జిల్లా కలెక్టర్ వారికి,పోలీసులకు పిర్యాదు.




**ఆలమూరు, జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** తన ఇంటి ముందు వేసుకున్న రోడ్డును తవ్వేసారని ఆలమూరు మండలం చొప్పెల్లకు చెందిన ఎర్రంశెట్టి ఏసుదాసు స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు.స్థానిక గవర్నమెంట్ ఆసుపత్రి వెనుక వీధి నాగిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్నామని,తూర్పు దక్షిణం రెండువైపుల రోడ్డు మార్గవ ని క్రయ దస్తావేజులో ఉన్నదని, మూడున్నర దశాబ్దాలుగా అతని ఇంటి నుండి తూర్పు వైపుగా తాము రాకపోకలు సాగిస్తున్నామని అయితే రోడ్డుకు, తమ ఇంటికి మధ్యలో ఉండే కొద్దిపాటి స్థలంలో నీరు నిలిచిపోతుందని తాము కాంక్రీట్ తో వేసుకున్న మార్జిన్ రోడ్డును గత శుక్రవారం నాగిరెడ్డి గంగరాజు పెద్ద కుమారుడు నాగిరెడ్డి గనిరాజు మనుషులతో చట్టవ్యతిరేకంగా దౌర్జన్యంగా తవ్వించేసారని ఆయన అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కాంక్రీట్ ర్యాంప్‌ను తవ్వేయడంతో మాకు రాకపోకులకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వాపోయారు.యేసుదాసు ఇచ్చిన పిర్యాదుపై స్థానిక ఎస్సై ఎం అశోక్ విచారణ చేపట్టారు. అలాగే సోమవారం అమలాపురంలో జరిగిన గ్రీవెన్స్‌కు వెళ్లి దీనిపై ఫిర్యాదు చేసినట్లు ఏసుదాసు తెలిపారు. తమకు న్యాయం చేయాలని సరిహద్దుదారుడైన నాగిరెడ్డి గంగరాజు కుటుంబసభ్యులతోను,వారి అనుచరులతోను తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఏసుదాసు జిల్లా కలెక్టర్ వారికి ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.

# ఆపరేషన్ కగారు పేరుతో నరేంద్ర మోడీ ప్రభుత్వం సాగిస్తున్న సాగిస్తున్న నరమేధాన్ని ఆపాలి



సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్...

**(ఆలేరు జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** కేంద్రంలోని నరేంద్ర మోడీ నరహంతక ప్రభుత్వం సాగిస్తున్న (ఆపరేషన్ కగార్) నరమేధాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూన్ 25న వరంగల్ అబ్బూస్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సు సందర్భంగా ముద్రించిన గోడప్రతులను ఆయన పార్టీ నాయకులు, ప్రజలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, ప్రగతిశీల, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని సహజ అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పేందుకు ఆపరేషన్ కగారు పేరుతో సాగిస్తున్న నరమేధాన్ని వెంటనే నిలిపివేసి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దేశంలోని ప్రజలపై నక్సలైట్ల పేరుతో నరమేధాన్ని కొనసాగించడమేనా బిజెపి విధానం అని ప్రశ్నించారు. హిందూ మతం గురించి గొప్పలు గా చెప్పుకునే బిజెపి నేతలు తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఒక హిందువు దహన సంస్కారాలు, దశదినకర్మ చేసుకునే అవకాశం కల్పించకపోవడమే హిందూ ఇజమా అని నిలదీశారు. దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య, అరుణోదయ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు మామిడాల బాల మల్లేష్, చేనేత సంఘం (ఐఎఫ్టియు అనుబంధం) జిల్లా నాయకులు చింతకింది సత్యనారాయణ, సిద్ధులు, గణేష్, కృష్ణ హరి, బేతి రవి, చందు, రచ్చ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు....

# నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాలి

సిపిఎం డిమాండ్....



**(ఆలేరు జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ కేంద్రమైన ఆలేరులో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో పట్టణ సీనియర్ నాయకులు వద్దేమాన్ బాలరాజు అధ్యక్షతన సిపిఎం పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టి, నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం వలన విద్యార్థులందరికీ విద్యావ్యవస్థ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర ప్రాంతాల్లో నిర్మించడం వలన విద్యార్థులకు రవాణా అసౌకర్యం కలిగి, అనేక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి పేరుకు మాత్రమే ఉన్నప్పటికీ ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని నిర్లక్ష్యం చేసి, ఆలేరుకు రావలసిన ప్రభుత్వ కార్యాలయాలను, ఇతర సౌకర్యాలను నియోజకవర్గంలోని ఇతర మండలాలకు తరలించుకోవడం వలన నియోజకవర్గ కేంద్రంలోని ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలగడంతో పాటు, ఆలేరు ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గ కేంద్రంలో అనేక వసతులు ఉన్నప్పటికీ గత ఎమ్మెల్యే మెడికల్ కళాశాలను యాదగిరిగుట్ట ప్రాంతానికి తరలించుకోవడం వలన ఆలేరు ప్రాంత ప్రజలకు తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. మెడికల్ కళాశాల యొక్క సేవలను విస్తృతం చేసే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. జాతీయ రహదారికి, రైల్వే ప్రయాణానికి దగ్గరగా ఉండవలసినటువంటి విద్యాసంస్థలు ప్రజా ప్రతినిధుల స్వార్థ ప్రయోజనాల కోసం తమకు అనుకూలమైన స్థలాల్లో, తమ భూములలో ఉన్న ప్రాంతంలో ఏర్పాటు చేసుకొని తగాదాలు పడుతున్నారని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించి ఆలేరు ప్రాంతానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణాన్ని ఆలేరు పట్టణం, పరిసర ప్రాంతాలలో నిర్మాణం చేపట్టేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఆలేరు ప్రాంతానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల వచ్చేవరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోరిగాడి రమేష్, బొప్పిడి యాదగిరి, కాసుల నరేష్, మాదాని నవీన్, ఘనగాని మల్లేష్, చెక్క పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు....

# ఆది జాంబవ దేవాలయాన్ని సందర్శించిన ఎమ్మార్పీఎస్ నేతలు







ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మ పరిశీలన....

**(ఆలేరు జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో గల ఆది జాంబవ దేవాలయాన్ని సోమవారం నాడు ఎంఆర్పిఎస్ నేతలు సందర్శించారు. జెండా దిమ్మ పరిశీలించిన అనంతరం ముఖ్య నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మహాజననేత మందకృష్ణ మాదిగ ఎస్సి ఉప కులాలకు ఉమ్మడి రిజర్వేషన్ల ద్వారా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, (మాదిగ దండోరా) ఎమ్మార్పీఎస్ స్థాపించి పల్లెల మాదిగలను, ఉప కులాలను ఐక్యం చేసి, సబ్బండ వర్గాల ప్రజలందరి మద్దతు కూడగట్టి ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని అలుపెరగకుండా 30 ఏళ్ల పాటు నడిపించి, ఫలితాన్ని సాధించి వివిధ వర్గాలకు ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసిన గొప్ప మహనీయులు అని కొనియాడారు. మాదిగ ఉపకులాల పక్షాన ఉద్యమిస్తూనే సమాజంలోని అన్ని వర్గాలకు (ఏ సామాజిక వర్గానికి) ఆపద వచ్చిన అండగా నిలిచిన గొప్ప పోరాట యోధులు అని చెప్పారు. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్ ల కోసం ఉద్యమించి, ఆరోగ్యశ్రీ పథకానికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని తెలిపారు. వికలాంగుల హక్కుల కోసం వికలాంగుల హక్కుల పోరాట సమితి స్థాపించి వికలాంగులకు పెన్షన్ సమస్యలు, వికలాంగుల సామాజిక సమస్యలపై ఉద్యమించి ఫలితాలు రాబట్టిన పోరాటాల సాధన యోధునిక చరిత్రలోకి ఎక్కారని చెప్పారు. వృద్ధులు, వితంతువుల పెన్షన్ల పెంపు కోసం పోరాటాన్ని నడిచే ఉత్తమ ఫలితాలు సాధించారని గుర్తు చేశారు. తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల బియ్యం కోట పెంచాలని డిమాండ్తో ఉద్యమం సాగించి ఫలితాలను సాధించారని తెలిపారు. మహిళలపై జరుగుతున్న వివక్షత, అత్యాచార కేసులు త్వరగా తీర్చాలని ఉద్యమించి ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయడంలో కీలక భూమిక పోషించాడని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో కీలకపాత్ర వహించి, అనాధ పిల్లల హక్కుల కోసం ఉద్యమించారని వివరించారు. మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాలను గుర్తించి భారత ప్రభుత్వం





పద్మశ్రీ అవార్డు అందజేసిందని అన్నారు. జులై ఏడున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను గ్రామ గ్రామాన జరుపుకొని జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, నియోజకవర్గ నాయకులు చేరిపోతుల కరుణాకర్ మాదిగ, మండల నాయకులు తుడుం గణేష్ మాదిగ, తిప్పారపు మల్లేష్ మాదిగ, గంపల యాదగిరి మాదిగ, నాగరాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు......

# యార్కారం గ్రామ హైస్కూల్ కి గణితం టీచర్ ను కేటాయించాలి

లెక్కల టీచర్ గారు లాంగ్ లీవ్ పెట్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారమా?

ఎర్ర అఖిల్ కుమార్ పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు



**సూర్యాపేట, జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మండలం యార్కారం గ్రామ హైస్కూల్ కి లెక్కల ఉపాధ్యాయుడిని కేటాయించాలని పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ కోరారు. ఈ రోజు పిడిఎస్యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా యార్కారం హైస్కూల్ లో సర్వే నిర్వహించిన అనంతరం విద్యార్థులతో కలిసి ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ బడి బాట పేరుతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నమని ప్రగల్భాలు పలుకుతున్న నాయకులు విద్య సంవత్సరం ప్రారంభం అయి 10 రోజులు దాటిన పాఠశాలల్లో అన్ని సబ్జెక్ట్ లకు సరిపడ ఉపాధ్యాయులు కేటాయించలేదన్నారు. ఈ పాఠశాలలో పనిచేసే గణితం ఉపాధ్యాయుడు గత విద్య సంవత్సరం ప్రారంభం నుండి లాంగ్ లీవ్ పెట్టీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నడని అన్నారు. అనారోగ్య కారణాలో లేక పెద్ద సమస్యలు ఏవైనా ఉంటే లాంగ్ లీవ్ పెట్టడంలో అర్థం ఉంటుంది కానీ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని వదిలిపెట్టి రియల్ ఎస్టేట్,చిట్టీల వ్యాపారం కోసం లీవు పెట్టడం ఏంటని ప్రశ్నించారు.లీవ్ పెట్టీ విద్యార్థుల భవిష్యత్ ను, మరో వైపు మొక్కల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని అన్నాడు.ఒకవైపు ప్రైవేట్ , కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం చూస్తుంటే సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి మాత్రం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకోవడ లేదన్నారు.ఇక్కడ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు అని ధర్నా చేసే వరకు విద్యాశాఖ అధికారులకు తెలియదు అంటే ప్రభుత్వ పాఠశాలల మీద వాళ్లకు ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థం అవుతుంది.తక్షణమే కలెక్టర్ గారు స్పందించి ఈ పాఠశాలకు లెక్కల ఉపాధ్యాయుడినీ కేటాయించాలి, అదే లాంగ్ లీవ్ పెట్టీ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న గణితం ఉపాధ్యాయుడిని సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకొని జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థులు, గ్రామ ప్రజలతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు భీమనపల్లి ప్రకాష్,శ్రీవల్లి , స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికారులు జవాబీదారుగా పని చేయాలి

ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలి

151 దరఖాస్తుల స్వీకరణ..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ విక్టర్ ,లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 151 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైల లం ఎమ్మెల్యే బుడ్డా రెడ్డి





**(అమరావతి) శ్రీశైలం జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** నేడు అమరావతిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురంధరేశ్వరి మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి

# బాపట్లలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ

యువతపోరుబ



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో విద్యార్థులకు యువతకు అనేక హామీలు ఇచ్చి ఇంతవరకు ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలుచేయనందున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాపట్ల జిల్లా అధ్యక్షులు మెరుగ నాగార్జున బాపట్ల వైసిపి ఇన్చార్జ్ కోన రఘుపతి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బాపట్ల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రథం బజార్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం నుండి ఎంపీపీ దెందుకూరి సీతారామరాజు (రాము) బడుగు ప్రకాష్ వాలి శివారెడ్డి దొంతి రెడ్డి కోటిరెడ్డి మౌలాలి హుస్సేన్ గ్రామాల నుంచి యువకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పెద్దవాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం రాస్తారోకో



**ఆలేరు జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం నుండి సిద్దిపేట వరకు వెళ్లే జాతీయ రహదారిపై గల కొలనుపాక గ్రామ సమీపంలోని పెద్దవాగుపై హై లెవెల్ వంతెనను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నాడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం ఏర్పాటుచేసిన లో లెవెల్ వంతెనపై వర్షాలు కురిసినప్పుడు వరద ఉధృతి ఎక్కువ అవ్వడంతో ఎంతోమంది వాగులో పడి కొట్టుకుపోయి, గాయాలపాలై హాస్పటల్లో చేరారని గుర్తు చేశారు. ప్రస్తుత వర్షాకాలం వరద ఉధృతి పెరగకముందే బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యేంతవరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# చేపూర్ వెంచర్ లో వసతులు కల్పించాలి

-లేఅవుట్ లో విద్యుత్, ట్రాన్స్ ఫార్మర్, రోడ్లు లేవు..

-కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాధితురాలు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో లేఅవుట్ వేసిన రంగు అనిల్ గౌడ్ వెంచర్ లో విద్యుత్ సౌకర్యం, ట్రాన్స్ ఫార్మర్, రోడ్లు సరిగా వేయకుండానే ప్లాట్లను విక్రయించినందున సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ప్లాట్ కొనుగోలుదారులైన మ్యాక లలిత జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని చేపూర్ గ్రామంలో సర్వే నంబర్ 368/1/1, 368/2/1లో రంగు అనిల్ గౌడ్ మామిడి ఎలిషా వద్ద స్థలాన్ని కొనుగోలు చేసి లేఅవుట్ ఆమోదం పొందారన్నారు. ఈ లేఔట్ లో తాను 14వ నెంబర్ ప్లాట్ ను పాషపు మల్లారెడ్డికి విక్రయించగా అట్టి ప్లాటును తిరిగి తనకు 2021లో విక్రయించారన్నారు. ఈ ప్లాట్ ను చేపూర్ గ్రామపంచాయతీ ద్వారా 2025 మార్చి 21న ఇంటి నిర్మాణానికి అనుమతి పొందానన్నారు. జిపి అనుమతి పొందిన ప్లాట్ లో బోరు వేసి విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా ఏఈ వచ్చి కనెక్షన్ ఇవ్వమని చెప్పారన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ కనెక్షన్ ఇస్తామని ఏఈ చెప్పడంతో తాను అనిల్ గౌడ్ దగ్గరకు వెళ్లానని వివరించారు. అయితే అనిల్ గౌడ్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయనని తనకు సంబంధం లేదని చెప్పడంతో అనేక అవస్థలు పడుతున్నానన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లేఅవుట్ చేసిన వారు ట్రాన్స్ ఫార్మర్, రోడ్లు వేయాలని చెప్పారు. అయితే తాను ప్లాట్ ను కొనుగోలు చేసినప్పుడు ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయలేదని చెప్పారు. నిబంధనల ప్రకారం ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయని అనిల్ గౌడ్ పై చర్యలు తీసుకొని వెంచర్ లో విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చూడాలని ఆయన కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో కోరారు.

# అర్హులైనవరికే కూరగాయల మార్కెట్ షేటర్లు ఇవ్వాలి

భారతీయ జనతా పార్టీ డిమాండ్







**బెల్లంపల్లి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో సోమవారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో అర్హులకే బెల్లంపల్లి పట్టణం లోని కూరగాయల మార్కెట్ లో షేటర్స్ షాప్స్ ఇవ్వాలని అనర్హులు పేర్లు జాబితా నుండి తొలగించాలని మార్కెట్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్,దార కళ్యాణి మాట్లాడుతూ... గత 30 40 సంవత్సరాల నుండి కూరగాయలు అమ్ముతూ ఎండనక వాననక జీవనం సాగిస్తున్న వారికి మార్కెట్లో షెటర్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కౌన్సిలర్ భార్యలకు,బంధువులకు షట్టర్లు కేటాయించారన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతోనే ఈ అవకతవకలు జరిగాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఏ రోజు వాళ్ళు కూరగాయల మార్కెట్లో కూరగాయలు అమ్మినారో చెప్పాలన్నారు.వారివద్ద నుండి లంచాలు తీసుకుని షాప్ లు కేటాయించారన్నారు.అర్హులైన వారికి కాకుండా అనర్హుల పేర్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది.అంతేకాకుండా అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని అర్హులైన నిరుపేద చిరు వ్యాపారుల పక్షాన కలెక్టర్ ఆఫీస్ ముట్టడి చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి కునిరాజుల అరవింద్,తాండూర్ మండలం ఇంచార్జ్ మద్దెర్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్,బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శంకర్,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గోమాస కమల,పట్టణ ఉపాధ్యక్షులు బాసబోయిన యుగేందర్, సల్లం సుమలత,పట్టణ కోశాధికారి సంతోష అగర్వాల్,చింతకింది లావణ్య, షేక్ గౌస్ బాబా,కోదాటి కళావతి, రాజేశ్వరి,కార్యకర్తలు అలాగే కూరగాయల మార్కెట్ చిరు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు...

### ప్రపంచంపై ఆధిపత్యం కోసమే
# ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దాడులు

సిపిఎం ఆరోపణ....



**అఖండ భూమి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని పెంపొందించుకునేందుకు అమెరికా చేస్తున్న యుద్దోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాడాల్సిన అవసరం ఉన్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అమెరికా అధ్యక్షులు ట్రంప్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 13 నుండి ఇరాన్ పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు వత్తాసు పలకడమే కాకుండా అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి పూనుకోవడాన్ని యావత్ ప్రజానికం వ్యతిరేకించాలని కోరారు. అను వాయిదాల తయారీకి ఇరాన్ కోరుకుంటున్నాదని హెచ్చరించిన అమెరికా ఇజ్రాయిల్ వద్ద 1080 అను ఆయుధాలు ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం ఉన్నప్పటికీ అమెరికా కిమ్మనకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. ట్రంపు విధానాలను వ్యతిరేకిస్తూ అమెరికాలో వేలాదిమంది నిరసన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ అమెరికా దుశ్చర్యలను నిరసిస్తున్నారని చెప్పారు. వెంటనే యుద్ధాన్ని ఆపి శాంతి నెలకులపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్ గౌడ్, జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, బోలగాని జయరాములు, గడ్డం వెంకటేష్, నాయకులు పల్లెర్ల అంజయ్య, వడ్డేబోయిన వెంకటేష్, కొండ అశోక్, కొండాపురం యాదగిరి, బందెల ఎల్లయ్య, కొండమడుగు నాగమణి, కల్లూరి నాగమణి, మాటూరి కవిత, వోవాల్దాస్ అంజయ్య, మచ్చ భాస్కర్, సిల్వేరు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు....

## పాఠశాలల్లో దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టిన అధికార పార్టీ నాయకులు





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ మండల్ గోంగపుల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న రాష్ట్రప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత దుస్తుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు ఈ రోజు సోమవారం నాడు భీంగల్ మండలం లోని గోనుగొప్పుల గ్రామం లో ప్రైమరీ పాఠశాలలో పంపిణి కార్యక్రమం నిర్వహించబడినది .ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఐకేపీ సీసీ ప్రస్తు నరేష్ భీంగల్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఐకెపి ద్వారా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని మన పిల్లలని ప్రతి గ్రామంలో గ్రామ పెద్దలు బాధ్యత తీసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎందుకంటే ప్రభుత్వం పాఠశాలల్లో నాణ్యమైన విద్య మరియు మధ్యాహ్న భోజనం ఇవ్వటం జరుగుతుందని చెప్పారు ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు మన పిల్లల బహుశతి కోసం ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి బోజ గౌడ్ గారు బాల్కొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సేపూర్ చరణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వం ద్వారా నడిపిస్తున్న పాఠశాలల్లో మన పిల్లలకు పంపియాలని చేపడం జరిగింది మరియు వీడీసీ అధ్యక్షులు వంజరి శంకర్ ఉప అధ్యక్షులు రాజన్న, మరియు ఐకేపీ మహిళ లీడర్లు గ్రామ పెద్దలు యువకులు మహిళల సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ గా ఎంపిక అయిన అడ్డగళ్ల నాగ రాంప్రసాద్




**ఐ. పోలవరం జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** గుత్తెనదీవి ఉన్నత పాఠశాల లో పిఈటి గా పని చేస్తున్న అడ్డగళ్ల నాగ రాంప్రసాద్ ఈ రోజు శ్రీకాకుళం లో జరిగిన రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఎన్నికల లో జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎంపిక అయ్యారు. అధ్యక్షులు గా ఆమదాలవలస ఎమ్మెల్యే శ్రీ కూన రవికుమార్, ప్రధాన కార్యదర్శి గా ఎస్.శ్రీనివాస్ (శ్రీకాకుళం), ట్రెజరర్ గా పి.సుమంత్ రెడ్డి (గుంటూరు) ఎంపిక అయ్యారు.. గత 15 సం లుగా సాఫ్ట్ బాల్ క్రీడ కి చేస్తున్న సర్వీస్ కి ఎక్కువ మంది క్రీడాకారుల ను తర్ఫీదు ఇచ్చి ఎంతో మంది ని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి క్రీడకారులు తయ్యారుచేసినందుకు నాకు ఈ అవకాశం వచ్చింది అని రాంప్రసాద్ తెలిపారు.. స్థానిక %మీూా% శ్రీ దాట్ల సుబ్బరాజు, శ్రీ దాట్ల పృద్విరాజ్, కాకర్లపూడి రాజేష్, రాయపురెడ్డి నీలకంటేశ్వరరావు, సాగిరాజు సూరిబాబు రాజు, పెంటా రవి, తూగో జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు జంపా హరికృష్ణ, ఎచ్ ఎం. వారణాసి లక్ష్మి దేవి, పీడీ లు సునీల్, కళావతి, శివా అభినందనలు తెలిపారు.

## ఘనంగా జరిగిన కోనసీమ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, రేడియాలజికల్ టెక్నాలజిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముత్తాబత్తుల ప్రమోద్ జన్మదిన వేడుకలు





**అమలాపురం జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** అమలాపురం ఎత్తు రోడ్డు సమీపంలో ప్రమోద్ డయాగ్నస్టిక్స్ కార్యాలయం లో కె.ఎం.ఎల్.ఆర్.టి.ఎ ప్రెసిడెంట్ ముత్తాబత్తుల ప్రమోద్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా కె.ఎం.ఎల్.ఆర్.టి.ఎ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా జరిపించారు. అలాగే పలువురు ప్రఖ్యాతిగాంచిన డాక్టర్స్ పుష్పగుచ్చం ఇచ్చి ఆయనను అభినందించారు. భారీ కేక్ ను కట్ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఇటీవలే అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన ప్రమోద్ ను పలువురు అభినందిస్తూ అసోసియేషన్ ని బలోపేతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. రాబోయే కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి జిల్లాలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్స్ రేడియాలజిస్టులకు అండగా నిలబడాలని పలువురు అభినందించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా పేదవారికి అన్నదానం చేసి తనలో ఉన్న సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ల్యాబ్ టెక్నీషియన్లు, రేడియాలజిస్టులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జోగంపేటలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి రోగులకు మందులు పంపిణీ




**గొలుగొండ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా గొలుగొండ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ శ్యాం కుమార్ ఆద్వర్యంలో జోగంపేట లో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్ర జలు నుంచి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి డాక్టర్ శ్యాం కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటించాలని కాచిన నీళ్లను తాగాలని నీరు నిలవ ఉంచకుండా గోళంలో డ్రమ్ముల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకుల్లో నాచు పట్టకుండా పంచాయతీ అధికారులకు చెప్పి శుభ్రపరచుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్సిహెచ్ వి ఎస్ ప్రసాద్ మాజీ సర్పంచ్ చిటికెల వరహాలబాబుఎ ఎన్ ఎం ఆశలు పాల్గొన్నారు.

# కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ కు ఘనంగా జన్మదిన వేడుకలు



**రంగారెడ్డి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** డివిజన్ కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న తెలంగాణ బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్.. కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ జన్మదిన వేడుక స్వగృహం శేరిలింగంపల్లి డోయన్స్ కాలనీలో ఘనంగా కార్యకర్తలు, నాయకులు పజల మధ్య జరుపుకున్నారు.జన్మదిన వేడుక ఉత్సాహ వాతావరణంలో పండుగలాగా జరుపుకుంటున్న జన్మదిన వేడుకకు తెలంగాణ బిసి ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పూలమాలతో శాలువాతో సన్మానం చేయడం జరిగింది .హమీద్ పటేల్ కూడా అందర్నీ స్వాగతం పలుకుతూ మర్యాదపూర్వకంగా స్నేహపూర్వకంగా రిసీవ్ చేసుకోవడం జరిగింది. బేరి రామచంద్ర యాదవ్ మరియు ఆర్కే సాయన్న హమీద్ పటేల్ ని ఉద్దేశించి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇలాంటి జన్మదినాలు ఎన్నో జరుపుకోవాలని రాజకీయంగా ఎదిగి పెద్దపెద్ద పదవులు పొందాలని ఆరోగ్యంతో గొప్ప ఆయువుతో జీవించి సమాజ సేవలో తరించి మంచి పేరు తెచ్చుకోవాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ , ఆర్కే సాయన్న డాక్టర్ రమేష, మంగమ్మ శ్యామల రఫియా బేగం యాదగిరి వెంకటేష్ శ్రీనివాస్ రెడ్డి గిరి గౌడ్, కొండాపూర్ డివిజన్ కార్యకర్తలు పాల్గొని ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ప్రజానీకం అనేక అనేకమంది పెద్దలు ఆశీర్వదించారు, మిత్రులందరు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

**కార్పొరేటర్ చేసిన సేవలు మరువలేనివి...**

**టిఆర్ఎస్ సీనియర్ నేత రూపారెడ్డి..**

కొండాపూర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా నిరుద్యోగ యువతీ యువకులకు తన వంతు బాధ్యతగా ఉపాధి హామీ పథకాలను ప్రవేశపెట్టాడని ఆమె తెలిపారు, గత పది సంవత్సరాల నుండి మచ్చ లేకుండా అసలైన నాయకుడిగా పేరు సంపాదించిన షేక్ అమీద్ పటేల్ కు ధన్యవాదములు తెలిపారు, సిసి రోడ్లు, పాఠశాలల నిర్మాణాలు, చేపట్టి విద్యార్థులకు అనేక రకాల ఆటల పోటీలు నిర్వహించారన్నారు, అంతేకాకుండా వార్డు సభ్యులను సొంత బిడ్డలుగా చూసుకుని నిధులు మంజూరు చేయించి వార్డులను సుందరీకరణగా మార్చారని తెలిపారు

# ఎదిగేకొద్దీ ఒదగాలి,వ్యక్తిగత అభివృద్ధి కి సోపానం




కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి! జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** మనిషి ఎంత ఎదిగినా ఒదిగి వుండాలి కానీ అహంకరించకూడదు.అహంకారం అనేది నైతికంగా మనిషిని అధఃపాతాళానికి తొక్కేస్తుంది.అలాగే ఆత్మా భిమానం మంచిదే కానీ దుర భిమానం ఎప్పుడూ ఇబ్బందు లు కలిగిస్తుంది. సకల శాస్త్ర పారంగతుడిని అన్న అహం తోనే రావణాసురుడు తప్పు చేసి, శ్రీరాముని చేతుల్లోహతు డైనాడు.దుర్యోధనుడు దురభి మానంతో తొడలు విరిగి నేల కూలాడు.ఎంతటి తపోధను లైనా సరే అహంకరిస్తే వాళ్ళ తపఃశక్తిని కోల్పోయి, మళ్లీ సంపాదించిన అంశాలెన్నో మ న పురాణ,ఇతిహాసాల్లో ఉ న్నాయి.ద్వైతవనంలో ఉన్న పాండవులనుఅవమానించడానికి దుర్యోధనుడు దూర్వాసు నికి సకల సేవలు చేసి మెప్పు పొంది, ఆయనను పాండవుల మీదికి పంపుతాడు. సూర్య వర ప్రసాదంతో అక్షయపాత్ర ను పొందిన పాండవులు ఎం దరో అన్నార్తుల ఆకలి తీరు స్తూ అడవిలో సుఖంగా వున్నా రు. విశేషం ఏమిటంటే ద్రౌపది తిన్న తర్వాత ఆ పాత్ర తన శక్తిని కోల్పోతుంది. అది తెలిసి దుర్వాసుడు సమయం మించి వెళతాడు. అప్పుడు ద్రౌపది శ్రీకృష్ణుని ప్రార్థిస్తుంది. ఆ ఆపన్నపరాయణుడు అందరినీ స్నానాదులు ముగించుకుని భోజనానికి రమ్మని చెప్పిస్తాడు. అప్పుడు పరమాత్మ లీలచే అక్షయపాత్ర లో ఒక మెతుకు దొరుకుతుం ది. అది తిని భగవానుడు నా కడుపు నిండినది అని త్రేన్చ గానే దుర్వాసునికి, అతని నూర్గురు శిష్యులకు అందరికి పొట్ట నిండిపోయి ఆయాసంతో అతలాకుతలం అవుతుంటారు. సమయంలో ధర్మజుని ఆజ్ఞ తో భీముడు అందరినీ భోజనా నికి ఆహ్వానిస్తాడు. శ్రీకృష్ణుడు కూడా వారికై ఎదురుచూస్తూ ఉన్నాడని చెబుతాడు. అప్పు డు వారు ఎవరి అండలో ఉన్నాడో ఆ లీలామానుష మూర్తిని గుర్తెరిగిన దూర్వా సుడు తన తప్పిదం తెలుసు కొని ఆయనకు ప్రణమిల్లి అహంకారంతో కోల్పోయిన తమ శక్తిని తిరిగి సంపాదిం చుకునేందుకు తపస్సుకు వెళ్ళిపోతాడు.అలాగే విశ్వా మిత్రుడు కూడా. ఇలా ఎన్నో దృష్టాంతాలు అంటే ఋజు వులు మన పురాణ కథల్లో ఉన్నాయి.పురాణాలు మన నైతికతకు గురువులు. ఏది, ఎందుకు, ఎప్పుడు చెయ్యాలి, చేయకూడదు అన్నఇంగితాన్ని బోధిస్తాయి.మహాద్భుతమైన మన పుణ్యభూమి, కర్మభూమి గొప్పదనం తెలుసుకుంటే విజ్ఞానవంతులైలోకశ్రేయస్సును పెంపొందిస్తారు.నేను, నాది అన్నఅహంకారంవీడండి.భగవంతుడి అండను పొందండి..

## పాలస్తీనా, ఇరాన్ ల పై యుద్ధ దాడులు
# అమెరికా సామ్రాజ్యవాద కుట్రలో భాగమే

ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలను ఉధృతం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**సూర్యాపేట, జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** యుద్దోన్మాదంతో సామాన్య ప్రజలను బలికొంటూ ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేస్తు ప్రపంచ దేశాలపై పెత్తనం చెలాయించాలని చూస్తున్న అమెరికా తగిన మూల్యం చెల్లించక తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్ లో (సోమ, మంగళ)రెండు రోజులపాటు జరిగే సిపిఎం పార్టీ సూర్యాపేట నియోజకవర్గస్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అమెరికా ట్రంప్ విధానాలకు వత్తాసు పలికే బిజెపి మోడీ పద్ధతులను మార్చుకోవాలని లేకపోతే ప్రజా వ్యతిరేకతను చెవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదం – పెట్టుబడి దారీ విధానం సంక్షోభం లో చిక్కు కొని ఆ విధానం అనుసరిస్తున్న అమెరికా అనేక ఆర్థిక సమస్యలతో అంతరంగిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కారణంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనేక దేశాల పై ఆర్థిక సుంకాలు, ట్యాక్సీలు విధిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంతరంగిక సమస్యలను ఎగదోసి, సరిహద్దు దేశాలతో సమస్యలను ఎగదోసి సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు యుద్ధ వాతావరణం కల్పించి యుద్దాలు చేస్తున్న

**తీరు భారత దేశం – పాకిస్తాన్ సమస్య, ఉక్రెయిన్ – రష్యా యుద్ధం**

ఇజ్రాయిల్ – పాలస్తీనా గాజా యుద్ధ సమస్య, నేడు ఇజ్రాయెల్ ఇరాన్ పై సాగిస్తున్న యుద్ధ దాడులు యావత్ సామ్రాజ్య వాద, పెట్టుబడి దారీ దేశాలు పేద, వర్తమాన అభివృద్ధి చెందుతున్న దేశాలలో దోపిడీ ని పెంచి పోషిస్తున్న తీరు అంతర్గత సమస్యలను పోషించి నేడు పతనం చెందుతున్న తీరు తో యుద్ధాలను ఎగదోయటం జరుగుతుంది అని ఆ క్రమంలోనే నేడు ప్రపంచంలో వివిధ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు దెబ్బ తింటున్న సామ్రాజ్యవాదం – పెట్టుబడి దారీ వ్యవస్థ ను తేటతెల్లం చేస్తుంది అని దీనికి ప్రత్యామ్నాయం సోషలిస్టు వ్యవస్తె తప్ప ఈ పెట్టుబడి దారీ, సామ్రాజ్య వాద వ్యవస్థ కాదని అందుకు అనుగుణంగా ప్రపంచ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి అని, ప్రజలు ప్రజా ఉద్యమాల ద్వారా ఈ దోపిడీ పెట్టుబడి దారీ వ్యవస్థ ను కూల్చాలని పిలుపు నిచ్చారు. దేశంలో బిజెపి గత పదకొండు సంవత్సరాల పాలనలో దేశాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా, మతాలకు అతీతంగా పని చేయకుండా విద్వేష రాజకీయాలను, మతోన్మాద రాజకీయాలను చేస్తున్న తీరు తో ప్రపంచం ముందు తలవంపుల పాలు కావడం జరుగుతుందని, దీనికి వ్యతిరేకంగా పీడిత ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,






కోలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపెల్లి సైదులు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, వేల్పుల వెంకన్న, పార్టీ పట్టణ మండల కార్యదర్శిలు అవిరే అప్పయ్య, వల్లపు దాసు సాయికుమార్, చిట్లింకి యాదగిరి, పిండిగా నాగమణి పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అక్రమ సెల్లార్ లపై జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ కు ఫిర్యాదు

ప్రజల ఫోన్ లిఫ్ట్ చేయని జోనల్ కమిషనర్...

ప్రజల టాక్స్ తో జీతాలు తిని ప్రజల ఫోన్ ఎందుకు ఎత్తడం లేదు....?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేయక తప్పదు...

టౌన్ ప్లానింగ్, ఏసిపి, ఇతర మధ్యవర్తులను నారాయణపేట జిల్లాకు బదిలీ చేయాలి...



**హైదరాబాద్ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** అయ్యప్ప సొసైటీలో అసలే అక్రమ కట్టడాలు ఆపైన అనుమతులు లేని భారీ సెల్లార్ గుంతలు తవ్వకాలు వర్షాకాలంలో ఎలాంటి గుంతలు తవ్వకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అయ్యప్ప సొసైటీ ప్లాట్ నెంబర్ 39 కి ఎదురుగా భారీ సెల్లార్ గుంత తవ్వుతున్నారని మిద్దెల మల్లారెడ్డి జోనల్ కమిషనర్ పై మండిపడ్డారు, ఎలాంటి చర్యలు తీసుకోకుండా అనుమతులు ఇవ్వడం ఈయనకు ఎంతవరకు అనుమతులు ఉన్నాయని, అయ్యప్ప సొసైటీ మాదాపూర్ తాండా పరిసర ప్రాంతాలలో సెల్లార్ జోరు రూపం అందుకుంది, అయినా శేరిలింగంపల్లి జోనర్ కమిషనర్ కార్యాలయాన్ని ఇక్కడ నుంచి తొలగించి మాదాపూర్ తండాలో ఏర్పాటు చేయాలని కొంతమంది ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, దొంగలకు సత్యం ముఠా కట్టినట్లుగా ఈ వ్యవహారం మూడు పూవులు ఆరు కాయలుగా కొనసాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, అలాగే ప్లాట్ నెంబర్ 133 లో కూడా సెల్లార్ తవ్వుతున్నారు ఇది ఎంతవరకు కరెక్ట్ అని నేను జిహెచ్ఎంసి అధికారులను ప్రశ్నిస్తున్నాను గౌరవ జిహెచ్ఎంసి ఉప కమిషనర్ మోహన్ రెడ్డి గారికి నేను వాట్సాప్ ద్వారా ఇట్టి అక్రమ సెల్లార్ గుంతల గురించి తెలియపరుస్తుంటే అతను నా వాట్సాప్ ను బ్లాక్ చేశాడు,ఇది ఎంతవరకు సబబు ఇది తమరి సొంత ఫోను కాదు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోన్ నెంబర్ ఇది ప్రజల సమస్యలను తమరికి వెంట వెంటనే తెలియపరుస్తుంటే నా ఫోన్ నంబరు బ్లాక్ చేశారు, ఓకే కానీ తమరికి మేము ప్రజల సమస్యలను ఎలా తెలుపాలో తమరే మాకు సెలవియ్యాలని ఏది ఏమైనాప్పటికీ తమరి అధికారులను పంపించి పరిశీలించి వర్షాకాలం వెళ్లే వరకు ఇట్టి అక్రమ సిలార్ గుంతలను వెంటనే నిలిపివేయాలని బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉపాధ్యక్షులు డిమాండ్ చేయడం జరిగిందన్నారు.




### ప్రాంతీయ క్రీడల స్పోర్ట్స్ స్కూల్
## ఆధ్వర్యంలో ప్రవేశానికి క్రీడాకారుల ఎంపిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, ఎస్ ఏ టి జి, తెలంగాణ వారి ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వ స్పోర్ట్స్ స్కూల్, హకీంపేట్, ప్రాంతీయ క్రీడ పాటశాల, కరీంనగర్ , ఆదిలాబాద్ లో 20 బాలురు , 20 బాలికలు చొప్పున 2025-26 సంవత్సరానికి గవల్ నాల్గవ తరగతిలో ప్రవేశానికి ఎంపిక కొరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఎంపిక కార్యక్రమాన్ని ఇందిరాగాంధీ స్టేడియంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో తొమ్మిది రకాల క్రీడ పోటీలు నిర్వహించి ఉత్తమమైనటువంటి పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలలో ఒకటి, రెండవ జూలై రోజున అకీంపేట్ స్కూల్, హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు నిర్వహిస్తారని తెలిపినారు. రాష్ట్ర స్థాయిలో కూడా మన జిల్లా బాలురు బాలికలు ఉత్తమ ప్రతిభ చూపించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఇందులో భాగంగా ఇందిరాగాంధీ స్టేడియంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కామారెడ్డి, తాసిల్దార్ కామారెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ హీరలాల్, వ్యాయామ ఉపాధ్యాయులు , మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

మంగళవారం 24-06-2025

# జంఝావతి లిఫ్ట్ పనిచేసేలా చూడండి...!



ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతులకు నిధులు చెల్లించండి

లిఫ్ట్ కాలువ ద్వారా 12 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వండి

మోటార్లకు కరెంటు సమస్య పరిష్కరించలేని దుస్థితిలో ప్రభుత్వం

జంఝావతి విషయంలో వైసిపి, కూటమి ప్రభుత్వాలు విఫలం

కాంగ్రెస్ పాలనలో రైతులకు ఇచ్చిన వరం జంఝావతి రబ్బరు డ్యామ్

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జంధ్యావతి లిఫ్ట్ కాలువ ద్వారా మీరు ఇవ్వాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పార్వతీపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు పార్వతీపురం మన్యం జిల్లాలోని కొమరాడ మండలంలో గల జంఝావతి ప్రాజెక్ట్ రబ్బిడాం లిఫ్ట్ పనిచేసేలా చర్యలు తీసుకోవాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గ చైర్మన్ సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలక రంజిత్ కుమార్ తదితరులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కే. హేమలతతో జంఝావతి ప్రాజెక్టు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఖరీఫ్ పనులు ప్రారంభం అయ్యాయని, నైరుతి పవనాలు మందగించినట్లు కనిపిస్తున్నాయన్నారు. కాబట్టి ఈ ఏడాది రైతులకు జంఝావతి సాగునీరు తప్పనిసరిగా అవసరం కానుందన్నారు. కాబట్టి జంఝావతి ప్రాజెక్టును వేధిస్తున్న సమస్యలను పరిష్కరించి రబ్బరు డ్యాం, లిఫ్ట్ కాలువ ద్వారా పూర్తిస్థాయి 24,640 ఎకరాలకు సాగునీరు అందవ్వాలని కోరారు. ఈ మేరకు గత కొంతకాలంగా రబ్బరు డ్యాం లిఫ్ట్ పనిచేయడం లేదని అన్నారు. ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులకు గురికావడం వల్ల లిఫ్ట్ పని చేయడం లేదన్నారు. మరమ్మత్తులు కావలసిన నిధులు చెల్లించకపోవడం వల్ల లిఫ్ట్ పడకేసిందన్నారు. తక్షణమే నిధులను విడుదల చేసి లిఫ్ట్ మరమ్మత్తులు పూర్తిచేసి సాగు నిరందివ్వాలన్నారు. లిఫ్ట్ కెనాల్ ద్వారా 12000 ఎకరాలకు, రబ్బిడ్డం ద్వారా 12000 ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి కె. హేమలత కు వినతిపత్రాన్ని అందజేశారు. దీనికి స్పందించిన ఆమె సంబంధిత శాఖ అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ జంఝావతి రబ్బరు డ్యామ్ లిఫ్ట్ కు ఉన్న కరెంటు సమస్య పరిష్కరించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడమే తప్ప రైతుల సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు జంజారతి రబ్బర్ డ్యాం ను వరంగా అందించారన్నారు. దాన్ని వైసిపి, కూటమి పాలకులు భద్రంగా చూసుకునేందుకు శ్రద్ధ కనపరచలేదన్నారు. జంఝావతీ సమస్య పరిష్కారంలో రబ్బర్ డ్యాం లిఫ్ట్ ద్వారా రైతుకు సాగునీరు అందించే విషయంలో అటువైసీపీ ఇటు కూటమి ప్రభుత్వాలు వైఫల్యం చెందాయన్నారు. తక్షణమే లిఫ్ట్ కెనాల్ కు అవసరమైన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కు చెల్లించాల్సిన బకాయి సుమారు తొమ్మిది లక్షల రూపాయలు లిఫ్ట్ అందుబాటులోకి తెచ్చి రైతులకు ఈ ఖరీఫ్ కు సాగునీరు అందివ్వాలని కోరారు. ఓట్లేసిన రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి పై నిపుణులు, సైంటిస్టులతో పరిశీలన జరిపించాలి

సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్

క్యాన్సర్ వ్యాదికి కారణాలు తెలుసుకొనుటకు నిపుణులు, సై%శీ%టిస్టులతో పరిశీలన జరిపించాలని సిపిఐ,. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు




**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు కొమరాడ మండలం గంగ రేగు వలస పంచాయతీలో వైద్య సిబ్బంది వెంటనే క్యాన్సర్ వ్యాధి కి కారణాలు తెలుసుకొని వెంటనే ప్రత్యేక చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ), ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏ ఐ కే ఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు గంగారెగువలస ప్రజలతో ధర్నా నిర్వహించడం జరిగింది, అనంతరం కలెక్టరేట్ గ్రీవెన్స్ సందర్భంగా డీ ఆర్ ఓ కే. హేమలత గారికి మెమోరాండం ఇవ్వడమైనది, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు లు మాట్లాడుతూ,, గంగరేగు వలస పంచాయతీ పరిధిలో సుమారు 7సంవత్సరాల క్రితం స్టార్ క్రాఫ్ట్ ఆగ్రో కెమికల్ ప్రైవేట్ పురుగులు మందుల కంపెనీ నిర్మించారు, ఆ పురుగుల మందులు తయారయ్యే సందర్భంలో వాటి వ్యర్థాలు భూములోకి వెళ్లాడముతో భూ గర్భ జలాలు విషపూరితము అవ్వడం తో గ్రామాల్లో క్యాన్సర్ వ్యాధి ప్రభలవుతుందన్నది, ఇప్పటికే 12 మంది వరకు క్యాన్సర్ బారిన పడి మృతి చెందార . మరో పదిమందికి పైగా క్యాన్సర్ వ్యాధితో రోగులు మంచాలపై ఉండే పరిస్థితి ఉన్నది,ముఖ్యంగా ఒక పంచాయతీ రెండు గ్రామాల్లో ఇంత మంది క్యాన్సర్ బారిన ఎందుకు పడుతున్నారో ఇప్పటికీ అర్థం కాక ప్రజలు తీవ్ర భయ%శీ%దోళనతో ఉన్నారు,ఇప్పటివరకు మృతి చెందిన కుటుంబాలు ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉందన్నారు. క్యాన్సర్ వ్యాధి బారిన పడిన వారు ఇప్పటికీ ప్రాణాలు కాపాడుకునేందుకు లక్షల రూపాయలు హాస్పిటల్లో ఖర్చు చేసినప్పటికీ వారి కుటుంబాల ఆర్థికంగా చిదిగిపోతున్నాయి,. లక్షలు ఖర్చుపెట్టినప్పటికీ ప్రాణం దక్కకపోవడంతో కుటుంబాల ఆర్థికంగా చిదిగిపోయి కుటుంబాలు ఇబ్బందులు పడే పరిస్థితి ఉన్నది,మిగిలిన అనేకమంది క్యాన్సర్ప బారిన పడి చికిత్స కోసం అప్పులు చేసుకొని ఆసుపత్రులు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడడం చాలా దారుణం అన్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ అధికారుల లెక్కలు మాత్రం కేవలం మూడే క్యాన్సర్ రోగులు ఉన్నారని చెప్పడం చాలా విడ్డూరంగా ఉన్నది.. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేషెంట్లు లేరని చెబుతూ కాలయాపన చేసి ఉన్న రోగులు పట్ల నిర్లక్ష్యం వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. పంచాయతీలో ఇంత మందికి క్యాన్సర్ వ్యాప్తికి గల కారణాలను ప్రభుత్వం ఇప్పటికి కనీసం గుర్తించకపోవడం చాలా దారుణం.,పరుగుల మందుల కంపెనీని నుండి వస్తున్న దుర్వాసన ను భరించలేక పొలాలకు పనులకు రావడానికి లేబర్ రాకపోవడముతో పంట పొలాలు అలానే ఉండిపోతున్నాయి, పొలాలకు వెళ్లాలంటేనే పరుగుల మందుల కంపెనీనుండి వస్తున్న దుర్వాషనకు రైతులు భయపడిపోతున్నారు,ఆనాడు జా%శీ%ఝావతి ప్రాజెక్ట్ పనులు కోసం నిర్మించిన వర్కుషాప్ ను ఆక్రమించి అందులో పరుగుల మందుల కంపెనీ తాలూకా ముడిసరుకును యాజమాన్యం డంపింగ్ యార్డ్ గా చేసుకున్నారు,, జిల్లా కలెక్టర్ పై విషయాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి క్యాన్సర్ వ్యాదికి కారణమైన స్టార్ క్రాఫ్ట్ ఆగ్రో కెమికల్ ప్రైవేట్ పురుగుల మందుల కంపెనీని ముసివేయాలి, క్యాన్సర్ వ్యాదికి కారణాలు తెలుసుకొనుటకు నిపుణులు, సై%శీ%టిస్టులతో పరిశీలన జరిపించాలి, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు సరైన చికిత్స అందించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి







నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 29 అర్జీలు

**కర్నూలు కార్పొరేషన్ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజా ఫిర్యాదులు దృష్టికి రాగానే వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 29 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వచ్చిన విన్నపాల్లో కొన్ని..**

1. వడ్డేగిరి కెవిఆర్ గార్డెన్ ప్రాంతాల్లో తమకు తాగునీటి సమస్య పరిష్కరించాలని స్థానికులు అబ్దుల్ సలాం, మహ్మద్ అహమ్మద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఇదే సమస్యను బొంగుల బజార్ నందు ఉందని ఎం.ధరణి, జి.నాగమ్మ, సరస్వతి, పద్మ ఫిర్యాదు చేశారు.
2. జొహరపురం ఇందిరమ్మ కాలనీ నందు డ్రైనేజీ కాలువ, వీధి దీపాలు వెలగడం లేదని స్థానికురాలు నజియ ఫిర్యాదు చేశారు.
3. శ్రీ సిద్ధివినాయక నగర్ నందు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని స్థానికులు నసీర్ బాష, సుమ, లీల తదితరులు విన్నవించారు.
4. జొహరపురం హౌసింగ్ బోర్డు కాలనీ నందు పార్కు, వీధి దీపాల మరమ్మతులు చేపట్టాలని, పూడికతీత పనులను చేపట్టాలని స్థానికులు రంగస్వామి, ఈశ్వరయ్య, రాజేష్, తదితరులు విన్నవించారు.
5. జీవో నెంబర్ 5 ను సవరించాలని కోరుతూ సచివాలయ ఉద్యోగులు వినతిపత్రం సమర్పించారు.

# అన్నమయ్య జిల్లాకు బదిలీపై వెళ్తున్న సమాచార శాఖ డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్యకు ఘనంగా వీడ్కోలు



డిఐపిఆర్ఓ పురుషోత్తం

సేవలు సంతృప్తి నిచ్చాయి :

డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య

**నంద్యాల కలెక్టరేట్ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పడినప్పటి నుంచి డిపిఆర్ఓగా మరియు ఇన్చార్జి డిఐపిఆర్ఓగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జే.మల్లికార్జునయ్యకు నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సిబ్బంది సోమవారం కలెక్టరేట్లోని ఆ శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటీ అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇఫ్తాకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓ ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచార శాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, అలాగే శాఖలోని ఉన్నతాధికారుల మన్ననలు కూడా అందుకున్నారని ప్రశంసించారు.ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ.... నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది, మీడియా మిత్రుల సహకారంతో సమాచార శాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతీఒక్కరి సహకారం వల్లే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తినిచ్చాయని, ఇందుకు సమష్టి కృషే కారణమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా శాఖాపరంగా తన అనుభవాలను సిబ్బందితో పంచుకున్నారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, మీడియా మిత్రులు ప్రతీ ఒక్కరికీ ఈ సందర్భంగా పేరుపేరునా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల సాగు చేస్తున్న పోడు భూములకి పట్టాలు ఇవ్వాలని గతంలో పట్టాలిచ్చిన వాటికి అడవి శాఖ అధికారులు సంతకాలు పెట్టాలని కోరుతూ కొమరాడ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా ఈరోజు అనగా సోమవారం జరిగింది



**పార్వతిపురం మన్యం జిల్లా ప్రతినిధి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** దత్తి మహేశ్వరరావు ధర్నా అనంతరం కొమరాడ తాసిల్దార్ సిహెచ్ సత్యనారాయణ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ధర్నాను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రెడ్డి శివుని నాయుడు ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాయకులు రామారావు హెచ్ రామారావు కైలాస్ రామస్వామి సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గిరిజనులు తమ రాత ముత్తాతల నుండి సాగు చేస్తున్న పోడు భూములకు 2006 అడవి హక్కుల చట్ట ప్రకారం 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వవలసి ఉండగా ఆ దిశగా పట్టాలు ఇవ్వకుండా పది ఎకరాలు సాగు చేస్తే 8 ఎకరాలకు 8 ఎకరాలు పోడు భూమి సాగుచేత్తే ఆరు ఎకరాలకు ఆరు ఎకరాలు సాగు చేస్తే మూడెకరాలకు మూడు ఎకరాల సాగు చేస్తే రెండు ఎకరాలకు రెండు ఎకరాలు సాగు చేస్తే ఎకరాకి భూమికి పట్టాలు ఇస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఇది చాలా అన్యాయం అని అలాగే ఇప్పటికే అడవి శాఖ అధికారులు కూడా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకి పట్టాలు ఇచ్చిన నేపథ్యంలో ఆ పట్టాల పైన అడవి శాఖ అధికారులు సంతకాలు కూడా లేని పరిస్థితి ఉందని కాబట్టి ఇలాంటి సందర్భంలో గిరిజనులు సాగు చేస్తున్న భూములకు 10 ఎకరాల వరకు పట్టాలు ఇవ్వాలని అలాగే అన్నదాత సుఖీభవ కింద డబ్బులు కూడా ఇవ్వాలని అలాగే డి పట్టా భూములు గిరిజనులు దళితులు సాగు చేస్తున్న వాటిని పరిష్కారం చేయాలని అలాగే గతంలో పట్టాలిచ్చిన వాటిలో అతి తక్కువ భూమి నమోదయిందని అవి కూడా సరిచేసి గిరిజనులు ఎంత సాగు చేస్తే అంత భూమికి పట్టాలు ఇవ్వాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఐ టి డి ఎ అధికారులకు ఈ సందర్భంగా తెలియజేయుచున్నాము ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు చెంబరు వెంకటరావు సుబ్బారావు నాగేశ్వరరావు లక్ష్మణరావు గణేష్ మధు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ స్థలంలో అక్రమ నిర్మాణం

-ఎమ్మెల్యే చెప్పిన..మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు..

-అట్రాసిటీ కేసు పెడతామని బెదిరిస్తున్నారు..

-ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్: 23 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణంలోని 25 వ వార్డు యోగేశ్వర్ కాలనీలో గ్రామ పంచాయతీకి సంబంధించిన స్థలంలో సుదర్శన్, చౌడ రవి, నరసయ్య అనే వ్యక్తులు కాలనీ ప్రజలను బెదిరించి అక్రమ నిర్మాణం చేస్తున్నారని యోగేశ్వర కాలనీ కమిటీ అధ్యక్షుడు యాదయ్య ఆరోపించారు. పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్లో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి యాదయ్య మాట్లాడుతూ చిల్డ్రన్స్ పార్కు కోసం ఉన్న స్థలంలో ముగ్గురు, మరికొంతమందితో కలిసి దౌర్జన్యంగా కాలనీవాసులను బెదిరించి అక్రమ నిర్మాణం చేస్తున్నారన్నారు. అడిగితే అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారని, కాలనీవాసులకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఆర్డిఓ, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తే మున్సిపల్ కమిషనర్ కు ఫోన్ చేసి చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. కాలనీ అవసరాలకు పనికొస్తుందని మొరం వేసి చదును చేయించామని, ఇప్పుడు వారు అక్రమంగా బోర్ వేశారని, కాలనీవాసులకు సంబంధించిన స్థలాన్ని కాపాడి న్యాయం చేయాలని ఆయన కోరారు.

# సచివాలయ ఉద్యోగుల జీవో 5 రద్దు చేయాలి



**కర్నూలు టౌన్ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ఉద్యోగుల సమస్య ల కోసం పోరాడేందుకు ముందుంటుందని సచివాలయ ఉద్యోగుల కు భరోసా జాయింట్ కలెక్టర్ డా. బి నవ్య కి వినతి పత్రం సామర్పణ గ్రామ వార్డు సచివాలయాల్లో ప్రజల సేవలో అంకితభావంతో పనిచేస్తున్న ఉద్యోగులపై బదిలీ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించినది సంతోషదాయకం. అయితే, ఈ ప్రక్రియ మరింత న్యాయంగా, పారదర్శకంగా కొనసాగాలనే ఆశయంతో కొన్ని ముఖ్యమైన వినతులను కలెక్టర్ దృష్టికి తీసుకొస్తున్నాం అని %×చీఖజ% జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో వినతి పత్రం సమర్పించడం జరిగింది అని తెలిపారు. ఉద్యోగుల స్వగ్రామ మండలాన్ని పరిగణనలోకి తీసుకోకుండా బదిలీలు చేపట్టాలి, తద్వారా వారి సేవలు మరింత విస్తృతంగా ఉపయోగపడతాయని, సీనియార్టీ జాబితాను స్పష్టంగా విడుదల చేయాలి, తద్వారా బదిలీల్లో న్యాయం జరుగుతుంది, బదిలీలను మాన్యువల్ కౌన్సిలింగ్ పద్ధతిలో చేపట్టాలి, తద్వారా ఉద్యోగులు తగిన స్థలాన్ని ఎంపిక చేసుకునే అవకాశం కలుగుతుంది అని అలాగే రాజకీయ ఒత్తిళ్లకు లోనవకుండా పూర్తిగా పారదర్శకంగా బదిలీలను నిర్వహించాలి, ఇది ఉద్యోగుల నమ్మకాన్ని పెంపొందిస్తుంది అని ఉద్యోగుల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి, ఇది వారి ఆర్థిక స్థిరత్వానికి తోడ్పడుతుంది అని తెలిపారు.అలాగే మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ లో అడిషనల్ కమీషనర్ జీవి కృష్ణ సచివాలయ ఉద్యోగుల బదిలీలు స్థానిక మండల జీవో.5 ను రద్దు చేసి పై డిమాండు లు పరిష్కరించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, నగర కార్యదర్శి ఆర్. ప్రతాప్,. కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి అనంత రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ వినతి సమర్పించిన వారిలో జిల్లా అధ్యక్షుడు, నగర అధ్యక్షుడు, నంత రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజల అభిప్రాయాలు సేకరించండి

పిజిఆర్ఎస్ కు 325 దరఖాస్తులు








**నంద్యాల కలెక్టరేట్ జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవిన్యూ అధికారి డి. రాము నాయక్ జిల్లా అధికారులను సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి డి. రాము నాయక్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా అధికారులను సూచించారు. అదే రీతిలో ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులను విథిన్ ఎస్ఎల్ ఏ లోగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ లో ఉన్న పరిష్కరించిన ఫిర్యాదుదారుల అభిప్రాయ సేకరణ కూడ త్వరితగత్తిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో రీఓపెన్ అయిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏలో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ఆర్డీవోలు తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అదే విధంగా పెండింగ్ ఉన్న ఆడిట్ కేసులను పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ సర్వీసులకు సంబంధించి ఆధార్ సీడింగ్ త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు పెండింగులో ఉన్న మన మిత్రకు సంబంధించిన నమోదు కూడా పూర్తి చేయాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 325 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ విథిన్ ఎస్ఏల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

అఖండ భూమి

మంగళవారం 24-06-2025

## ఈవీ స్కూటర్ ధరలు తగ్గించేలా హీరో సూపర్ ప్లాన్.. సరికొత్త కాన్సెప్ట్‌తో నయా ఈవీ విడుదల



ఇటీవల ఈవీ స్కూటర్ల జోరు దేశంలో బాగా పెరిగింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలు ఈవీ స్కూటర్ల వాడకాన్ని ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో అన్ని కంపెనీలు బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ స్కూటర్లను లాంచ్ చేస్తున్నాయి. తాజాగా ఈవీ స్కూటర్ల ధరలు తగ్గించేలా హీరో కంపెనీ సూపర్ ప్లాన్ వేసింది. ఆ ప్లాన్‌కు అనుగుణంగా కొత్త ఈవీను కూడా మార్కెట్‌లో లాంచ్ చేయనుంది. హీరో మోటోకార్ప్ కంపెనీకు చెందిన విడా జూలై 1, 2025న తన తదుపరి ఎలక్ట్రిక్ స్కూటర్ విడా వీఎక్స్‌ను లాంచ్ చేయనున్నట్లు తెలిపింది. భారతీయులకు తక్కువ ధరకు ఈవీ అందించాలనే ఉద్దేశంతో కంపెనీ ఓ కొత్త ప్రణాళిక వేసింది. హీరో తీసుకొచ్చిన ఈ ప్రణాళికతో భవిష్యత్‌తో ఈవీ వాహన రంగంలో పెను సంచలనాలకు కారణం అవుతుందని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అందరూ బ్యాటరీతో సహా ఈవీను కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఈవీ స్కూటర్ ధర అమాంతం పెరుగుతుంది. అయితే ఈ సమస్యకు చెక్ పెట్టేలా సబ్‌స్క్రిప్షన్ బ్యాటరీ విధానంతో హీరో ఈవీ కొత్త ప్రణాళికను పరి చేసింది. వీఎక్స్2 ఈవీ బ్యాటరీ-యాజ్-ఎ-సర్వీస్ (బీఏఏఎస్) ప్లాన్‌తో లాంచ్ చేసింది. వినియోగదారులు స్కూటర్‌ను మాత్రమే కొనుగోలు చేసి దాని బ్యాటరీకు మాత్రం సబ్‌స్క్రిప్షన్‌ను చెల్లించాల్సి ఉంటుంది. హీరో తీసుకొచ్చిన ఈ కొత్త ప్రణాళికతో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ముందస్తు ధరలు భారీగా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ మోడల్ కింద, వినియోగదారులు సౌకర్యవంతమైన సబ్స్క్రిప్షన్ ప్లాన్స్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. బ్యాటరీ నిర్వహణతో పాటు భర్తీ విషయానికి వస్తే ఆ బాధ్యతలు సబ్‌స్క్రిప్షన్ విధానంలో ఉంటాయి కాబట్టి ధర భారీగా తగ్గుతుంది. హీరో విడా వీఎక్స్2 ఈవీ స్కూటర్ హై-ఎండ్ విడా వీ2 స్కూటర్‌కు బడ్జెట్- ఫ్రెండ్లీ ప్రత్యామ్నాయమని ఆ కంపెనీ ప్రతినిధులు చెబుతున్నా. ఈ రెండు స్కూటర్లు కొంత అంతర్గత హార్డ్‌వేర్‌లు ఒకే మాదిరిగా ఉంటాయి. వీఎక్స్-2 సరళమైన మరింత ఆచరణాత్మక డిజైన్‌తో ఆకర్షిస్తుంది. డిస్క్ కు బదులుగా డ్రమ్ బ్రేక్లు, చిన్న టీఎఫ్‌టీ డిస్‌ప్లేతో పాటు సింగిల్ సీట్ సెటప్‌తో వస్తుంది. అందువల్ల ఈ స్కూటర్ బజాజ్ చేతక్ 3001, ఏథర్ 450ఎక్స్‌కు గట్టి పోటీనిస్తుంది.

## మొబైల్ రీఛార్జ్ ప్లాన్స్ 28 రోజులే ఎందుకు ఉంటాయి? బిజినెస్ మైండ్ అంటే ఇదే..



సాధారణంగా మొబైల్ రీఛార్జ్ చేసుకోవాలంటే 30 రోజుల వ్యాలిడిటీ కాకుండా 28 రోజులే ఉంటాయి. మరి నెల మొత్తం కాకుండా కేవలం 28 రోజులో ఎందుకు ఉంటాయోనని మీరెప్పుడైనా ఆలోచించారా? దీన్ని బట్టి చూస్తే కంపెనీ బిజినెస్ మైండ్ ఎలాంటి ఉంటుందో అర్థమైపోతుంటుంది.. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ప్రముఖ టెలికాం కంపెనీలు కస్టమర్లను ఆకర్షించడానికి వివిధ రకాల ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను ప్రవేశపెడుతున్నాయి. చాలా కంపెనీల రీఛార్జ్ ప్లాన్‌లలో చాలా వరకు 28 రోజులకు సంబంధించినవి. కంపెనీలు నెల కూడా పూర్తి చేయకుండా 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టడం వెనుక ఒక పెద్ద వ్యాపార వ్యూహం ఉంది. ప్రారంభంలో కొన్ని కంపెనీలు మాత్రమే 28 రోజుల ప్లాన్‌లను ప్రవేశపెట్టాయి. కానీ ఇప్పుడు చాలా కంపెనీలు ఈ పద్ధతిని అనుసరిస్తున్నాయి. వారు ప్రతి నెలా ప్లాన్‌లను ప్రవేశపెడితే, వినియోగదారులు సంవత్సరంలో 12 సార్లు మాత్రమే రీఛార్జ్ చేసుకోవాలి. కానీ వాస్తవం ఏమిటంటే 28 రోజుల ప్లాన్‌లతో వినియోగదారులు సంవత్సరంలో 13 సార్లు రీఛార్జ్ చేసుకోవాలి. 28 రోజుల ప్లాన్‌లను ఉపయోగించడం ద్వారా మీరు 30 రోజుల నెలల్లో 2 రోజులు తక్కువ, 31 రోజుల నెలల్లో 3 రోజులు తక్కువ పొందుతారు. దీని వలన దాదాపు ఒక నెల అదనంగా వస్తుంది. అందుకే సంవత్సరానికి 12 రీఛార్జ్‌లకు బదులుగా, మీరు 13 రీఛార్జ్‌లు చేయాలి. ఫిబ్రవరిలో 29 రోజులు ఉన్న సంవత్సరాల్లో ఆ విధంగా ఒక అదనపు రోజు కూడా అందుబాటులో ఉంటుంది. ఈ వ్యూహం ద్వారా టెలికాం కంపెనీలు ప్రతి సంవత్సరం ఒక అదనపు నెల రీఛార్జ్ ప్రయోజనాన్ని పొందుతాయి. అయితే ఇటీవల కోర్టు ఆదేశాలతో కొంత ఎక్కువ రీఛార్జ్ ప్లాన్‌తో 30 రోజుల పాటు వ్యాలిడిటీ కూడా అందిస్తున్నాయి.

## పాలసీదారుడు, నామినీ ఇద్దరు మరణిస్తే డబ్బు ఎవరికి అందిస్తారు? చట్టం ఏం చెబుతోంది?




కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే.. ఎప్పుడు ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగుతుందో చెప్పని పరిస్థితి. ఈరోజుల్లో రకరకాల అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు ఇలా ఎన్నో రకాల ప్రమాదాల కారణంగా చాలా మంది మరణిస్తున్నారు. అందుకే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ ఉండాలని సూచిస్తుంటారు నిపుణులు. కొన్నిసార్లు మనం ఎప్పుడూ ఊహించని పరిస్థితులు తలెత్తుతాయి. జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా ప్రమాద సంఘటనను తీసుకోండి. ఈ భయంకరమైన ప్రమాదం గురించి ఎవరికైనా కనీసం ఆలోచన ఉందా? ఇప్పుడు ఓ ప్రశ్న తలెత్తుతుంది. బీమా పాలసీలో పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బులు ఎవరికి అందుతాయి?

### విమాన ప్రమాదం తర్వాత అనేక కేసులు తెరపైకి..

పీటీఐ నివేదిక ప్రకారం.. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత, పాలసీదారుడు, క్లెయిమ్ పొందిన నామినీ ఇద్దరూ ప్రమాదంలో మరణించిన అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. అహ్మదాబాద్ నుండి లండన్ గేట్‌వేకి బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం మెడికల్ ఆస్పత్రి భవనంపై కూలిపోయి 241 మంది ప్రయాణికులు మరణించిన విషయం తెలిసిందే. అలాగే మరణించారు. భవనంలో ఉన్న 35 మంది వరకు మేడికోలు, సిబ్బంది మరణించారు. ఇలాంటి పరిస్థితుల్లో దుఃఖాన్ని ఎదుర్కొంటున్న కుటుంబ సభ్యులు తరువాత ఏమి జరుగుతుందో, బీమాలో వచ్చిన డబ్బును ఎలా క్లెయిమ్ చేసుకోవాలో కూడా ఆలోచించాల్సి ఉంటుంది. పాలసీదారుడు, నామినీ ఇద్దరూ మరణిస్తే బీమా డబ్బు ఎవరికి వస్తుందో తెలుసుకుందాం.

### బీమా పాలసీ జప్తు అవుతుందా?

ముందుగా బీమా మొత్తం ఎప్పుడూ జప్తు కాదని, , కానీ పాలసీదారుడి ఆస్తిలో భాగమవుతుంది. సాధారణంగా పిల్లలు, జీవించి ఉన్న తల్లిదండ్రులు లేదా జీవిత భాగస్వామి వంటి చట్టపరమైన వారసులు దీనిని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎయిర్ ఇండియా ప్రమాదం తర్వాత అనేక బీమా కంపెనీలు ఇలాంటి కేసులను ఎదుర్కొంటున్నాయి. వంటి అనేక బీమా సంస్థలు పాలసీదారు, నామినీ ఇద్దరూ మరణించిన క్లెయిమ్‌లను అందుకున్నాయి. నివేదిక ప్రకారం.. కొన్ని కంపెనీలు క్లెయిమ్‌ల త్వరిత పరిష్కారం కోసం నిబంధనలు సడలిస్తున్నాయి, ఉదాహరణకు %హా×జ% ఈ సందర్భాలలో కోర్టు నుండి ఆర్డర్ కోసం వేచి ఉండటానికి బదులుగా, క్లెయిమ్ సెటిల్‌మెంట్ నుండి వచ్చిన మొత్తాన్ని ఎలా విభజించాలో వారసులు అంగీకరిస్తే, చట్టపరమైన వారసుల నుండి డిక్లరేషన్, నష్టపరిహార బాండ్లను అంగీకరిస్తున్నట్లు తెలిపింది. సాధారణంగా బీమా కంపెనీలు పత్రాలను తనిఖీ చేసి, పాలసీదారుడు లేదా నామినీతో క్లెయిమ్ చేసే వ్యక్తి సంబంధాన్ని నిర్ధారించిన తర్వాత డబ్బును చెల్లిస్తాయి. ఇప్పుడు రెండవ ప్రశ్న ఏమిటంటే.. ఎక్కువ మంది చట్టపరమైన వారసులు ఉంటే ఈ పరిస్థితిలో కంపెనీ ఏం చేస్తుంది? హిందూ వారసత్వ చట్టంలో చట్టపరమైన వారసులను రెండు వర్గాలుగా విభజించారు. మొదటి వర్గంలో కొడుకు-కుమార్తె, భార్య, తల్లి వంటి క్లాస్ వన్ చట్టపరమైన వారసులు ఉన్నారు. క్లాస్ వన్ చట్టపరమైన వారసులలో ఎవరూ లేకుంటే క్లాస్ 2 పరిగణిస్తారు. ఇందులో తండ్రి, సోదరుడు-సోదరి, మేనల్లుడు-మేనకోడలు ఉన్నారు.

## పసిడి ప్రియులకు అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?



బంగారానికి మళ్లీ రెక్కలు వచ్చేశాయి. ఇరాన్ ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పెట్టుబడులకు సేఫ్ అయిన బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తున్నారు. దీంతో బంగారం, వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. అటు వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే స్థిరంగా కొనసాగుతున్నాయి. వాస్తవానికి పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. జూన్ 22 2025 ఆదివారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర 92,350 లుగా ఉంది. వెండి కిలో ధర రూ.1,10,000లుగా ఉంది.

### ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,00,750 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,20,000లుగా ఉంది.

విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,750 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,350లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,20,000 లుగా ఉంది.

ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,00,900, 22 క్యారెట్ల ధర రూ.92,500 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,10,000లుగా ఉంది.

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000లుగా ఉంది.

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,00,750 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,350 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,20,000 లుగా ఉంది.

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,00,750, 22 క్యారెట్ల ధర రూ.92,350 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,10,000 లుగా ఉంది.

గమనిక, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు.. ధరలు ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు. పసిడి ప్రియులకు అలర్ట్.. తెలుగు రాష్ట్రాల్లో తులం బంగారం ధర ఎంత ఉందో తెలుసా..?

## క్రెడిట్ స్కోరు 750 దాటినా.. మీరు బ్యాంకు నుంచి రుణం పొందలేరు.. ఎందుకో తెలుసా?












ఇప్పటికే రుణం తీసుకుంటే కొత్త రుణం తీసుకోవడం కష్టమవుతుంది. బహుళ రుణాలు ఒకేసారి నడుస్తుంటే, కొత్త రుణం తీసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉందా లేదా అని.. కొత్త లోన్ తీసుకునేటప్పుడు లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు క్రెడిట్ స్కోర్ చాలా ముఖ్యం. అలాగే క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉంటే, తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందడం సులభం అని నిపుణులు అంటున్నారు. కానీ చాలా మంది క్రెడిట్ స్కోర్ 750 కంటే ఎక్కువ ఉండవచ్చు. కానీ వారు లోన్ తీసుకోవడానికి వెళ్ళినప్పుడు బ్యాంక్ దానిని తిరస్కరిస్తుంది. ఎందుకో తెలుసా..?

కానీ ఇలా ఎందుకు జరుగుతుంది? దీనికి అనేక కారణాలు ఉండవచ్చు. కస్టమర్ చాలా త్వరగా ఉద్యోగాలు మారుతున్నట్లు బ్యాంక్ గమనించి ఉండవచ్చు. అలాంటప్పుడు బ్యాంకు రుణం ఇవ్వడానికి నిరాకరించవచ్చు. ఎందుకంటే అలాంటి పరిస్థితిలో, ఆ వ్యక్తి ఆదాయం స్థిరంగా లేదని బ్యాంక్ భావిస్తుంది. ఫలితంగా ఆ వ్యక్తికి రుణం ఇవ్వడం చాలా ప్రమాదకర పని. అంటే వ్యక్తికి ఉద్యోగం స్థిరంగా లేదని, చీటికి మాటికి మారుతుంటాడని గమనిస్తుంది బ్యాంకు. దీని వల్ల ఆర్థిక పరిస్థితులను అంచనా వేసి రుణం ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తుంది.




ఇప్పటికే రుణం తీసుకుంటే కొత్త రుణం తీసుకోవడం కష్టమవుతుంది. బహుళ రుణాలు ఒకేసారి నడుస్తుంటే, కొత్త రుణం తీసుకోవడం చాలా కష్టం. ఎందుకంటే ఈ పరిస్థితిలో ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం ఉందా లేదా అని బ్యాంకు పరిశీలిస్తుంది. ఆ వ్యక్తికి రుణం తిరిగి చెల్లించే సామర్థ్యం లేదని బ్యాంకు భావిస్తే, ఆ వ్యక్తికి మరో రుణం లభించదు.

చాలా రుణాలకు హామీదారుడు అవసరం. హామీదారుడి క్రెడిట్ స్కోరు చెడ్డది అయినప్పటికీ కస్టమర్ తరచుగా రుణం పొందలేరు. ఫలితంగా, మీరు భవిష్యత్తులో రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే మీరు మీ క్రెడిట్ స్కోరుతో పాటు ఈ అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.

ఇలాంటి తప్పులు చేసినట్లయితే మీకు క్రెడిట్ స్కోర్ భారీగా ఉన్నప్పటికీ బ్యాంకు నుంచి రుణం పొందలేరని గుర్తించుకోండి. మీరు రుణం పొందాలంటే క్రెడిట్ స్కోర్‌తో పాటు ఇతర వివరాలు బ్యాంకులు పరిశీలిస్తాయని గుర్తించుకోండి.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయనేలకు ఘన సన్మానం












**వెల్దుర్తి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** పీఎం శ్రీజిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన టీచర్స్ కు సోమవారం ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు. పనిచేస్తున్నటువంటి హెచ్ఎం చంద్రావతి విద్యా కమిటీ చైర్మన్ దాది పోగు రాజేష్ అక్కడ సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. బదిలీపై నుండి వచ్చిన వారికి స్వాగతం పలకడం జరిగింది అలాగే సాంస్కృతి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో సిబ్బందికి సన్మానించడం జరిగింది. అలాగే ఇక్కడి నుండి 11 మందిలో నలుగురు హెడ్మాస్టర్ గా ప్రమోషన్ విజయ, రాధాదేవి, శంకరమ్మ, రామలక్ష్మి, అలాగే ఇందిరా, సరే సరిత, విమల వాణి, పద్మ , తులసి, లతిఫ నిర్మల మరి కొత్తగా 22 మంది టీచర్స్ పిఎంసి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాధ్యతలు స్వీకరించడం జరిగింది.

## సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం!



**నంద్యాల ప్రతినిధి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా సిహెచ్. పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం సాధారణ బదిలీపై నంద్యాల జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వోకు అభినందనలు తెలియజేశారు.

## ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయిన పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికలు












**వెల్దుర్తి జూన్ 23 (అఖండ భూమి న్యూస్):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నుండి ట్రిబుల్ ఐటీ కి సెలెక్ట్ అయినా నలుగురు విద్యార్థినిలు కనీష్ సౌమ్య వీరిద్దరూ ఆర్కే వల్లి ట్రిబుల్ ఐటీకు మేఘన లావణ్య వీరిద్దరూ ఒంగోలు ట్రిబుల్ ఐటీ కు సెలెక్ట్ అయిన సందర్భంగా హెచ్ఎం చంద్రావతి విద్య కమిటీ చైర్మన్ దాది పోగు రాజేష్ అలాగే టీచర్స్ అందరు సంతోషం వ్యక్తం చేశారు వీళ్ళు నాలుగు రు 2024, 25 పీఎం శ్రీ జడ్పీహెచ్ బాలికల ఉన్నత పాఠశాల టాపర్స్ గత 2023, 24 విద్యా సంవత్సరానికి గాను ఇద్దరు విద్యార్థినీలు సెలెక్ట్ అయినట్లు ప్రధానోపాధ్యాయురాలు తెలిపారు. ఈ సంవత్సరం ట్రిబుల్ ఐటీ కి నలుగురు సెలెక్ట్ కావడం మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559